
# ఏ గ్రామానికెళ్లినా చేసిన అభివృద్ధి చూపిస్తా




ప్రజాపక్షం

జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

సోమవారం | 27 ఏప్రిల్, 2026 | పేజీలు :08

# స్వీయగణన ప్రక్రియను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**ప్రజాపక్షం/వరంగల్:** భారత జనగణన 2027లో భాగంగా స్వీయ గణన జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. ప్రక్రియపై జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేఖరులు సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ జనాభా గణన 2027కు సంబంధించి మొదట ఇండ్ల గణన చేపడుతున్న నేపథ్యంలో ఈ నెల 26 నుంచి మే 10 వరకు స్వీయ గణనకు అవకాశం కల్పించినట్లు తెలిపారు. ఆధునిక సాంకేతికతను వినియోగిస్తూ స్వీయ గణన విధానాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందని, దీని ద్వారా ప్రజలు స్వయంగా తమ కుటుంబ వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసుకునే అవకాశం లభిస్తుందని తెలిపారు. ఈ విధానం ద్వారా సమయపాలన, ఖచ్చితత్వం పెరగడమే కాకుండా పారదర్శకత కూడా మెరుగుపడుతుందని పేర్కొన్నారు. ఇందుకుగాను మొదట https://se.census.gov.in లింకును ఓపెన్ చేసి సెల్ఫ్ ఎన్యూమరేషన్ (హెచ్‌ఎల్‌ఓ) లాగిన్ వద్ద తెలంగాణ ఎంపిక చేసి, క్యాప్చా ఎంటర్ చేసి వెరిఫై, ప్రొసీడ్ క్లిక్ చేయాలన్నారు. వెల్కమ్ పేజీలో కుటుంబ పెద్ద పేరు, మొబైల్ నంబర్ నమోదు చేయాల్సి ఉంటుందన్నారు. ఒక కుటుంబానికి ఒకే మొబైల్ నంబర్ ఉపయోగించాలని వచ్చిన ఒటిపి ఎంటర్ చేసి వెరిఫై, ప్రొసీడ్ క్లిక్ చేయాలన్నారు. తరువాత వాళ్లకు నచ్చిన భాషను ఎంచుకోవచ్చన్నారు. వారి జిల్లా, పట్టణం,గ్రామం, పిన్ కోడ్ వివరాలు నమోదు చేయాలని సూచించారు. తమ మొబైల్ లో లొకేషన్ ఆన్ చేసి, వారి ఇంటి వద్ద రెడ్ మార్క్ సెట్ చేయాల్సి ఉంటుందన్నారు. ఇళ్ల వివరాలకు సంబంధించిన 33 ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చి, ప్రివ్యూ ద్వారా చెక్ చేసి సబ్మిట్ చేయాలన్నారు. అనంతరం హెచ్ తో ప్రారంభమయ్యే 11 అంకెల ఎస్ఈ ఐడి వస్తుందని చెప్పారు. దాన్ని స్క్రీన్‌షాట్ లేదా నోట్ చేసుకుని భద్రపరచాలన్నారు. మే 11 తర్వాత మీ ఇంటికి వచ్చే గణన అధికారికి ఈ ఎస్ఈ ఐడి చూపిస్తే వారు అప్రూవ్ చేస్తారని కలెక్టర్ పేర్కొన్నారు. స్వీయ గణనలో కుటుంబ సభ్యుల వివరాలు, విద్య, ఉపాధి, నివాస పరిస్థితులు వంటి అంశాలను సరిగ్గా నమోదు చేయడం అత్యంత ముఖ్యమని కలెక్టర్ సూచించారు. తప్పులు లేకుండా వివరాలు నమోదు చేయడం ద్వారా ప్రభుత్వ పథకాల రూపకల్పనకు ఖచ్చితమైన డేటా అందుబాటులోకి వస్తుందని తెలిపారు. అధికారులు ప్రజలకు సులభంగా అర్థమయ్యే విధంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, గ్రామ, వార్డు స్థాయిలో ప్రచారం చేపట్టాలని ఆదేశించారు. మీడియా ప్రతినిధులు కూడా స్వీయ గణనపై ప్రజల్లో చైతన్యం కల్పించడంలో కీలక పాత్ర పోషించాలని కోరారు. జిల్లాలో స్వీయ గణన ప్రక్రియను విజయవంతం చేయడానికి అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. సెన్సెస్ అవేర్నెస్ లో భాగంగా క్యాప్ లు పంపిణీ చేసి విస్తృతంగా అవేర్నెస్ తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ జి సంధ్యారాణి, అదనపు కలెక్టర్ లోకల్ బాడీ వై వి గణేష్, జడ్పీ సీఈఓ రామ్ రెడ్డి, డిబిసిడి పుష్పలత, దుర్గరాజ్ సుభాష్ , జిల్లా అధికారులు, వివిధ శాఖల అధికారులు ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే నాగరాజు



**ప్రజాపక్షం/కాజీపేట :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఆదివారం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 45వ డివిజన్ పరిధిలోని కడిపికొండ ప్రాంతంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల నూతన గృహ ప్రవేశ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపిఎస్ అధికారి కెఆర్ నాగరాజు హాజరై రిబ్బన్ కట్ చేసి గృహాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులైన బుర్ర సరిత – శ్రీనివాస్ దంపతులు, అలాగే బుర్ర కనకలక్ష్మి నూతన ఇందిరమ్మ ఇళ్లలో గృహ ప్రవేశం నిర్వహించగా, ఎమ్మెల్యే నాగరాజు కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. పేదల సొంత ఇంటి కలను సాకారం చేయడం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన ప్రతి పేద కుటుంబానికి గౌరవప్రదమైన నివాసం కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన పేర్కొన్నారు.కడిపికొండ ప్రాంత ప్రజలు, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికి కృతజ్ఞతలు తెలిపారు. స్థానిక ప్రజలతో మాట్లాడిన ఎమ్మెల్యే వారి సమస్యలు తెలుసుకుని, పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి అర్హ కుటుంబానికి చేరేలా క్షేత్రస్థాయిలో నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే నాగరాజు సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు సారంపల్లి శ్రీనివాస్ రె డ్డి, పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు గంగుల శ్రీనివాస్ రె డ్డి, జిల్లా నాయకులు కర్ర హరీష్ రెడ్డి, 45వ డివిజన్ అధ్యక్షులు సాధనాధం గౌడ్, 44వ డివిజన్ అధ్యక్షు లు రాజారపు స్వామి, అలాగే జక్కుల సాధనాధం, కట్కూరి రమేష్, బస్కె ప్రణయ్, దువ్వ శ్రీకాంత్, దువ్వ నవీన్, దువ్వ విజయ్, కరుణాకర్, కోటేశ్వర్, బుర్ర మధు తదితరులు పాల్గొన్నారు.

## వాసవి మాత ఆశయాలను కొనసాగించాలి

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**ప్రజాపక్షం/భూపాలపల్లి:** వాసవి మాత ఆశయాలను కొనసాగించాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు పిలుపు నిచ్చారు. ఆదివారం భూపాలపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ఐ.డీ.ఓ.సి లో వాసవి మాత జయంతి వేడుకల్లో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి గండ్ర సత్యనారాయణ రావు పాల్గొని ముందుగా ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి శ్రీ వాసవి మాత చిత్రపటానికి పూలమాల వేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి శ్రీ వాసవి కన్యక పరమేశ్వరి మాత జయంతి వేడుకను అధికారికంగా చేపట్టడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. వాసవి మాత సమాజానికి ఆత్మగౌరవం, ధర్మం, త్యాగం వంటి ఉన్నతమైన విలువలను నేర్పిన మహనీయురాలని తెలిపారు. ఆమె చూపిన మార్గంలో నడుస్తూ సమాజంలో ఐక్యత, శాంతి, సహనం పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ వాసవి మాత ఆశయాలను ఆచరణలో పెట్టి సమాజ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. అలాగే ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉందని, సామాజిక సమానత్వం సాధించడంలో ఇలాంటి మహనీయుల ఆలోచనలు మార్గదర్శకంగా నిలుస్తాయని పేర్కొన్నారు. అనంతరం భూపాలపల్లి జిల్లా కేంద్రం లోని శ్రీ వాసవి కన్యక పరమేశ్వరి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి, జిల్లా యువజన సర్వీసుల శాఖ అధికారి రఘు, మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన దొంతి



**ప్రజాపక్షం/నెక్కొండ:**నెక్కొండ పట్టణంలో నిర్వహించిన లిఖిత దిలీప్ కుమార్ వివాహ వేడుకకు నర్సంపేట ఎంఎల్ఎ దొంతి మాధవరెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆయన దంపతులకు శుభాకాంక్షలు తెలిపి సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యుడు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, నెక్కొండ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్, జిల్లా కాంగ్రెస్ నాయకులు బక్కి అశోక్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల్ చౌహాన్, కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, చల్ల శ్రీపాల్ రెడ్డి, రగోత్తం రెడ్డి, కివి సుబ్బారెడ్డి, ఈదునూరి ప్రభాకర్, నర్సంపేట న్యాయస్థాన ఏజిపి బండి శివకుమార్, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ప్రతినిధి రావుల తిరుపతి రెడ్డి, విజయ్, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజా ప్రతినిధు లు, నాయకులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ నాయకులు

**ప్రజాపక్షం/రాయపర్తి:**మండలంలోని జయరాం తండా(ఎస్) గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు తేజవత్ నరేష్ కూతురు శ్యామల అఖిల్, మైలారం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు గాడిపెల్లి రాములు కూతురు ప్రత్యూష రాజా అరవింద్‌ల వివాహ వేడుకల్లో ఆదివారం ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు లేతాకుల రంగారెడ్డి, ఐత రాంచందర్, చందు రాము, సంకినేని ఎల్లస్వామి, చిలువేరు సాయి గౌడ్, సాయి కిరణ్, బోయిని అనిల్, సర్పంచ్ గుగులోత్ రమేష్, ఉప సర్పంచ్ గోవింద్, బాధవత్ బాలు, గుగులోత్ అరుణ్, బాధవత్ సుమన్, బాధవత్ బధ్రు, తదితరులు పాల్గొన్నారు.

## కారు ఢీకొని వ్యక్తికి తీవ్రగాయలు

**ప్రజాపక్షం / ధర్మసాగర్/వేలేరు :** హనుమకొండ జిల్లా కాజిపేట మండలం రాంపూర్ లోని జీవధార చర్చ్ సమీపంలోని ప్రధాన రహదారిపై శుక్రవారం సైకిల్ మీద వెల్తున్న గబ్బెట కొమురయ్యను కారు ఢీ కొనడంతో తీవ్రంగా గాయాలుకాగా బాధితుని బంధువులు,అతని కుమార్తె అకినెపల్లి జ్యోతిరాణి చికిత్స నిమిత్తం వరంగల్ ఎంజిఎం కుతరలించడం జరిగింది .జ్యోతిరాణి వివరాల ప్రకారం గబ్బెట కొమురయ్య శుక్రవారం పని నిమిత్తం తన స్వగ్రామం కరుణాపురం నుండి కాజిపేట వైపు సైకిల్‌పై వెల్తుండగా వెనుక నుండి వచ్చిన కారు బలంగా ఢీ కొనడంతో బలమైన గాయాలు కాగా ధర్మసాగర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పోలీసులు కారు డ్రైవర్‌పై కేసు నమోదు చేయడం జరిగిందని పేర్కొన్నారు.

## స్వీయ గణనను సద్వినియోగం చేసుకోవాలి

### తహసీల్దారు ముల్కనూరి శ్రీనివాస్



**ప్రజాపక్షం/రాయపర్తి:**మండల ప్రజలు స్వీయ జనగణనను సద్వినియోగం చేసుకొని వాస్తవ సమాచారాన్ని నమోదు చేసుకోవాలని తహసీల్దారు ముల్కనూరి శ్రీనివాస్ అన్నా రు. ఆదివారం స్థానిక సర్పంచ్ గారే సహేంద్ర బిక్షపతి, వ ర్ధన్నపేట మార్కెట్ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి స్వీయ గణనను చేయించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకం గా చేపట్టిన జనగణనన కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పా ల్గొని తమ కుటుంబ వివరాలను నమోదు చేసుకోవాలని అ న్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐలు చంద్రమోహన్, సం ధ్యారాణి, ఎంపిఎస్ఓ కళ్యాణ్, జిపిఓలు సురేష్, సంజీవ య్య, కారోబార్ మల్లయ్య, పాల్గొన్నారు.

## స్వీయ గణన కార్యక్రమంలో వివరాలు నమోదు చేసుకున్న మేయర్..



**ప్రజాపక్షం/ఖిలావరంగల్:**ప్రభుత్వం నిర్వహిస్తున్న స్వీయ గణన(సెల్ఫ్ ఎన్యూమరేషన్) కార్యక్రమంలో భాగంగా గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి ఆదివారం 29వ డివిజన్‌లోని తన నివాస గృహంలో స్వీయ గణన వివరాలను నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా గణాంక అధికారి మేయర్ నివాసానికి వెళ్ళి అవసరమైన వివరాలను సేకరించి నమోదు చేశారు. అనంతరం మేయర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం చేపట్టిన స్వీయ గణన కార్యక్రమం ప్రజలకు ఎంతో ఉపయోగకరమని నేటి(ఆదివారం) నుండి మే 10 వరకు కొనసాగుతున్న స్వీయ గణన కార్యక్రమంలో భాగంగా తొలిసారి దేశంలో డిజిటల్ పద్ధతిలో వివరాలు నమోదు చేసుకోవడానికి అవకాశం కల్పించినందున ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా తమ వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవడం ద్వారా సంబంధిత కుటుంబానికి ప్రత్యేకంగా ఎస్ఈఐడి సృష్టించబడుతుందని దానిని భద్రపరుచుకుని గణన నమోదు కోసం మీ ఇంటికి వచ్చే ఎన్యూమరేటర్‌లకు అందజేసి సహకరించాలని, దీని ద్వారా గ్రామాల, పట్టణాల సమగ్ర అభివృద్ధికి అవసరమైన ప్రణాళికలు రూపొందించుకోవచ్చని అన్నారు. మున్సిపల్ పరిధిలోని ప్రజా ప్రతినిధులు, అధికారులు, సిబ్బంది ఈ కార్ర్యమంలో చురుకుగా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ నమోదు కార్యక్రమంలో ఉప కమిషనర్ ప్రసన్న రాణి, మెప్మా టిఎంసి రమేష్, సిఓ ప్రవీణ్, పాల్గొన్నారు.

## కాకతీయ కలల జాతరను జయప్రదం చేయాలి



**ప్రజాపక్షం/ నర్సంపేట :** మే 8,9,10 వ తేదీలో వరంగల్‌లో జరగబోయే కాకతీయ కలల జాతరను జయప్రదం చేయాలని ఓరుగల్లు కళాశికరాల జిల్లా అధ్యక్షులు జూపాక శివ కోరారు. నర్సంపేట పట్టణంలో తాళ్ల సునీల్ ఆధ్వర్యంలో కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఓరుగల్లు కళాశికరాల జిల్లా అధ్యక్షులు జూపాక శివ పాల్గొని మాట్లాడుతూ కాకతీయుల నాటి కళావైభవాన్ని మరోమారు ప్రపంచానికి చాటి చెప్పాలనే ఉద్దేశంతో జానపద కలలకు పుట్టినిల్లు అయిన పోరుగల్లు ఓరుగల్లు జానపదాన్ని ఈ తరానికి పరిచయం చేసే కార్యక్రమంలో భాగంగా ఈ మహత్తర కార్యక్రమాన్ని రూపొందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమాన్ని కళాబలగమంతా విజయవంతం చేయాల్సిందిగా కోరడం జరిగింది. సాంస్కృతిక ఉత్సవాల్లో ఉమ్మడి వరంగల్ జిల్లా కళాకారులూ అందరు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. డాన్స్ అకాడమీలకు, గుస్సాడి, జానపద నృత్య బృందాలకు, ఒగ్గు డోలు బృందాలకు, జానపద సినీ గాయకులకు ఈ సమాచారాన్ని చేర వేయాలని పిలుపునిచ్చారు. ఎటువంటి ఎంట్రీ ఫీజు లేకుండా జానపద సాంగ్స్ జానపద డాన్సులు ఒగ్గు కథ వంటి కళారూపాలకు ప్రైజ్ మనీ సైతం ఇచ్చుకుంటూ కళలను ప్రోత్సహించే విధంగా నేటి తరానికి కలలను పరిచయం చేసే విధంగా ఈ కార్యక్రమాన్ని గొప్పగా చేయడం జరుగుతుందని, ప్రతి ఒక్క కళాకారులు ఈ కార్యక్రమాన్ని తమ భుజాలపై వేసుకొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా ఇన్చార్జిలు రామంచ సుమన్, తాళ్ల సునీల్, నెల్లుట్ల సుమన్, నర్సంపేట సినియర్ కళాకారులు తాళ్లపెల్లి చంద్రమౌళి, శాతరాశి సురేష్, కళాకారులు పడిదం రాజేందర్, హన్మకొండ బిక్షపతి, డప్పు నరేష్, కందకట్ల రామకృష్ణ, ఉప్పరపల్లి రాజు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## మేడే స్ఫూర్తితో ఉద్యమించాలి

### నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

### బిఆర్‌టియూ జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు




**ప్రజాపక్షం/ నర్సంపేట :**మేడే స్ఫూర్తితో ఉద్యమించాలని, నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని బిఆర్‌టియూ జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు డిమాండ్ చేశారు. నర్సంపేట వ్యవసాయ గ్రేట్ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన హమాలీ కార్మికుల సమావేశానికి హమాలీ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కొల్లూరి లక్ష్మీ నారాయణ అధ్యక్ష తన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా బిఆర్‌టియూ జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు పాల్గొని మాట్లాడుతూ దేశంలో ఉన్న కార్పొరేట్ బహుళ జాతి కంపెనీలకు ఉపయోగపడే విధంగా కార్మిక చట్టాల సవరణ జరిగిందని, 8 గంటల పని విధానం కోసం ఎంతో మంది కార్మికుల త్యాగాల ఫలితంగా వచ్చిందని, ఇలాంటి కార్మికుల హక్కుల రక్షణ కోసం అనేక చట్టాలు వచ్చాయని, వాటిని తీసేయడం సరికాదని, దేశంలో తమిళనాడు, కేరళ, పశ్చిమబెంగాల్ రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను అమలు చేయవమని ఆ రాష్ట్ర అసెంబ్లీ తీర్మానం చేసి కేంద్రానికి పంపారని అదే మాదిరిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా అసెంబ్లీ తీర్మానం చేసి పంపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి పాలడుగుల రమేష్, హమాలి డివిజన్ అధ్యక్షుడు బొల్లం ప్రసాద్, నాయకులు గాండ్ల రాములు, బిక్షపతి, అనిల్ కుమార్, స్వామి, మొగిలి, దేవేందర్, రమేష్, రాజు తదితరులు పాల్గొన్నారు

## పేదల సొంతింటి కల కాంగ్రెస్‌తోనే సాధ్యం

### టిపిసిసి ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి

**ప్రజాపక్షం/రాయపర్తి:**పేదల సొంతింటి కల కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని టిపిసిసి ఉపాధ్యక్షురాలు, కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి అన్నారు. మండలంలోని పేరికేడు గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులైన వల్లెపు అనిత యాదగిరి, దురిశెట్టి లక్ష్మి యాకయ్య దంపతుల నూతన గృహ ప్రవేశం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ పేద ప్రజల సొంతింటి కలను సాకారం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించేందుకు ప్రజా ప్రతినిధులు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జాటోత్ హమ్యా నాయక్, మండలాధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి, స్థానిక సర్పంచ్ తీగల సాయిలు, సరికొండ కృష్ణారెడ్డి, టి కృష్ణమాచార్యులు, భూక్య సమ్మయ్య, రెంటాల గోవర్ధన్ రెడ్డి, ఎండి నయిమ్, పాల్వంచ కోటేశ్వర్, ఏసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, గారే బిక్షపతి, రామా నాయక్, బండి రాజేంద్రప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడకలు ఘనంగా నిర్వహించాలి

**ప్రజాపక్షం/ నర్సంపేట :** బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నర్సంపేట నియోజకవర్గంలోని ప్రతి మండల కేంద్రంలో, గ్రామాలలో పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించాలని నర్సంపేట మాజీ శాసనసభ్యుడు పెద్ది సుదర్శన్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ అదినేత, మాజీ ముఖ్యమంత్రి వర్యులు కెసిఆర్, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ పిలుపు మేరకు నేడు ( సోమవారం) బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సం సందర్భంగా నర్సంపేట నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి మండల కేంద్రంలో, ప్రతి గ్రామం, ప్రతి తండాలో గులాబీ జెండా ఆవిష్కరించాలని బిఆర్ఎస్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ శ్రేణులందరు పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా కోరారు.

## మైనారిటీ గురుకుల పాఠశాలలో విద్యార్థులను చేర్పించండి

**ప్రజాపక్షం/ములుగు:**మైనారిటీ గురుకుల పాఠశాలలో విద్యార్థులను చేర్పించి ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని ములుగు మైనారిటీ బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీలత కోరారు. ములుగు పట్టణంలో ఆదివారం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా సంక్షేమ వారోత్సవాలను పురస్కరించుకొని బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికి తిరిగి మైనారిటీ గురుకుల పాఠశాల అడ్మిషన్ల కోసం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శ్రీలత మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ముస్లి మైనారిటీల కోసం ప్రత్యేక గురుకుల పాఠశాలల్లో సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని అన్నారు. అలాగే ముస్లిం మైనారిటీలకు ప్రత్యేక అరబిక్ తరగతులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ముస్లిం మైనారిటీలు తమ విద్యార్థులను పాఠశాలలో చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల ఉపాధ్యాయినిలు, ముస్లిం మైనారిటీ ప్రతినిధులు, పాల్గొన్నారు.

## కర్రె గుట్టలలోని జల్ల, డోలీ గ్రామాలను సందర్శించిన ఎస్‌పి

**ప్రజాపక్షం/ములుగు:**ములుగు జిల్లా ఎస్‌పి సుధీర్ రామ్‌నాథ్ కేకన్ పోలీస్ అధికారులతో కలిసి వెంకటాపురం మండల పరిధిలోని కర్రె గుట్టలలో ఉన్న జల్ల, డోలీ గ్రామాలను సందర్శించారు. ఈ సందర్భంగా మారుమూల నుండి పామునూరు, జల్ల, డోలీ మీదుగా తాడపాల వరకు నిర్మాణంలో ఉన్న రహదారి పనులను పరిశీలించారు. రహదారి నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, అలాగే పనుల్లో నాణ్యతా ప్రమాణాలను తప్పకుండా పాటించాలని సంబంధిత కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. రహదారి నిర్మాణ పనుల నిమిత్తం రాత్రింబవళ్లు కష్టపడి బందోబస్తు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బందితో ఎస్‌పి మాట్లాడి, వారికి అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ములుగు డిఎస్‌పి రవీందర్, ఎస్‌పి ఇన్స్‌స్పెక్టర్ శంకర్, వెంకటాపురం సిఐ రమేష్, సివిల్, సిఆర్‌పిఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

## భద్రకాళీ దేవాలయంలో ఎర్రబెల్లి స్వర్ణ ప్రత్యేక పూజలు



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** హనుమకొండలోని చారిత్రాత్మక శ్రీ భద్రకాళీ దేవస్థానంలో జరుగుతున్న శ్రీ భద్రకాళీ భద్రేశ్వరుల కళ్యాణ మహోత్సవం–2026 బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న వారికి ఆలయ ప్రధాన అర్చకులు, ఈవో, పండితులు పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు.అనంతరం వారు గర్భాలయంలోని అమ్మవారిని దర్శించుకుని, అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అర్చకులు వారికి వేద ఆశీర్వచనం అందజేసి, అమ్మవారి తీర్థ ప్రసాదాలు,శేషవస్త్రాలు బహూకరించారు.

## సిసి కెమెరాలు ప్రారంభం

**ప్రజాపక్షం / వేలేరు :** వేలేరు గ్రామంలో సిసి కెమెరాలు 'దేగకన్ను'లాగ పనిచేస్తూ గ్రామంలో శాంతిభద్రతల పరిరక్షణకు దోహద పడుతున్నాయని వేలేరు గ్రామసర్పంచ్ బిల్ల యాదగిరి అన్నారు.ఆదివారం హనుమకొండ జిల్లా వేలేరు మండలకేంద్రంలోని నాలుగు ప్రధాన రహదారుల వెంట ఏర్పాటు చేసిన సిసి కెమెరాలను ప్రారంభించారు.ఈసందర్భంగా యాదగిరి మాట్లాడుతూ గ్రామంలో నేరాలను అరికట్టడానికి అత్యంతకీలకమైన సాధనాలుగా సీసీ కెమెరాలు ఉపయోగపడుతున్నాయని ఇవినేరస్తులను భయభ్రాంతులకు గురిచేసి,నేరాల సంఖ్యలను తగ్గించడంలో, కేసుల ఛేదనలో పోలీసులకు సమర్థవంతంగా సహాయ పడుతున్నాయని ఈసీసీ కెమెరాలను గ్రామంలోని ప్రముఖ కూడళ్లు,నివాస ప్రాంతాలు,పార్కింగ్ స్థలాలు,వాణిజ్య ప్రాంతాలలో ఏర్పాటు చేసిన సిసి కెమెరాలు నేరస్థులలో భయాన్ని కలిగించి,దోపిడీలు,దొంగతనాలు, ఇతర అసాంఘీక కార్యకలాపాలను తగ్గించడమే కాకుండా గ్రామశివారులలోని వాగులలో ఎవరైతే వ్యర్థ పదార్థాలు వేస్తున్నారో వారిపైన కూడా చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతోందని అన్నారు. కార్యక్రమంలో గ్రామపంచాయితీ కార్యదర్శి సంపత్‌కుమార్,రాంరెడ్డి,పిండి సునీల్,రాజేందర్‌రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రామప్ప దేవాలయం సందర్శించిన విదేశీయులు



**ప్రజాపక్షం/వెంకటాపూర్ :** మండలంలోని పాలంపేట గ్రామంలో గల రామప్ప దేవాలయంను ఆదివారం కామెరూన్ దేశానికి చెందిన సోనిలీ, ఫ్రాన్స్ దేశానికి చెందిన ఇవాన్ వెబర్ లు వేరు వేరుగా సందర్శించారు. ఆలయ అర్చకులు హరీష్ శర్మ, ఉమాశంకర్‌లు పూజలు చేసి తీర్థప్రసాదాలు అందజేశారు. రామప్ప ఆలయ చరిత్ర శిల్పకళ ప్రత్యేకతల గురించి టూరిజం గైడ్ గోరంటల విజయ్ కుమార్ వారికి వివరించారు వారు ఆసక్తిగా తిలకించారు. అనంతరం రామప్ప సరస్సును సందర్శించి బోటింగ్ చేశారు. వారి వెంట టూరిజం పోలీసులు, దేవాదాయ, పురావస్తు, టూరిజం శాఖల సిబ్బంది ఉన్నారు

# నెక్కొండలో నెలకొన్న పండగ సందడి



**ప్రజాపక్షం/నెక్కొండ:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో ఆదివారం ఆధ్యాత్మిక సందడి తారాస్థాయికి చేరింది. గౌడ కులస్తుల ఆరాధ్య దైవమైన కాటమయ్య స్వామి ఉత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభం కాగా, అదే సమయంలో ఆర్యవైశ్యుల కులదేవత వాసవి కన్యకా పరమేశ్వరి ఉత్సవాలు కూడా ఘనంగా నిర్వహించడంతో గ్రామం మొత్తం పండగ శోభతో మెరిసిపోయింది. కాటమయ్య ఉత్సవాల ప్రారంభానికి ముందు గ్రామదేవత బొడ్రాయి అమ్మవారికి జలాభిషేకం నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి భక్తి శ్రద్ధలతో ప్రార్థనలు చేశారు. సాంప్రదాయ వాద్యాల నడుమ దేవాలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతో మార్మోగింది. ఇక రాష్ట్ర ప్రభుత్వం సూచనల మేరకు వాసవి కన్యకా పరమేశ్వరి ఉత్సవాలను అధికారికంగా నిర్వహించగా, కన్యకా పరమేశ్వరి ఆలయంలో ఆర్యవైశ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించి అమ్మవారిని భక్తిశ్రద్ధలతో ఆరాధించారు. ఒకవైపు కాటమయ్య ఉత్సవాలు, మరోవైపు వాసవి ఉత్సవాలు జరగడంతో నెక్కొండ పట్టణం అంతా పండగ వాతావరణంలో మునిగిపోయింది. వీధులన్నీ భక్తులతో కిటకిటలాడగా, దేవాలయాలు భక్తిరసంతో నిండిపోయాయి. గ్రామ ప్రజలు, యువత ఉత్సాహంగా పాల్గొని ఉత్సవాలకు ప్రత్యేక శోభ తీసుకొచ్చారు. ఉత్సవాల సందర్భంగా పలు ధార్మిక కార్యక్రమాలు, ప్రత్యేక పూజలు కొనసాగుతున్నట్లు నిర్వాహకులు తెలిపారు. రామలింగేశ్వర స్వామి ఆలయ చైర్మన్ కుమార్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, ఆర్యవైశ్య సంఘం మండలాధ్యక్ష కార్యదర్శులు తాటిపల్లి శివకుమార్, భూపతి కృష్ణ, వీరన్న, ఎల్‌ఐసి దొడ్డ విజయ్, తాలూరి నరసింహస్వామి, చారగొండ నరేష్, గౌడ కులస్తులు కారింగుల సురేష్, నాగయ్య, సూరయ్య, కట్టయ్య, జగన్, పాల్గొన్నారు.

# స్వీయగణనను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

### హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి



**ప్రజాపక్షం/హనుమకొండ :** జనగణన ప్రక్రియలో భాగంగా ఈనెల 26 నుండి ప్రారంభమవుతున్న స్వీయ గణన అవకాశాన్ని జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. రవి సూచించారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాలులో, జిల్లా కలెక్టర్, ప్రిన్సిపల్ సెన్సస్ అధికారి చాహత్ బాజ్‌పాయి ఆదేశాల మేరకు,జనగణన2027లో భాగంగా ఏప్రిల్ 26 నుండి మే 10 వరకు నిర్వహించనున్న స్వీయ గణనపై మీడియా సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం తొలిసారిగా ప్రజలు తమ కుటుంబ వివరాలను స్వయంగా నమోదు చేసుకునే అవకాశాన్ని కల్పించిందన్నారు. ఈ ప్రక్రియను ఆన్‌లైన్ ద్వారా లేదా ఆండ్రాయిడ్ మొబైల్ ఫోన్ ద్వారా సులభంగా పూర్తి చేయవచ్చన్నారు.

స్వీయ గణన కోసం ముందుగా https://se. census.gov.in లింక్‌ను ఓపెన్ చేసి, సెల్ఫ్ ఎన్యూమరేషన్ లాగిన్" వద్ద తెలంగాణ రాష్ట్రాన్ని ఎంపిక చేసి, క్యాప్చా నమోదు చేసి "వెరిఫై అండ్ ప్రొసీడ్" పై క్లిక్ చేయాలని తెలిపారు. అనంతరం కుటుంబ పెద్ద పేరు మరియు మొబైల్ నంబర్ నమోదు చేసి, వచ్చిన ఓటీపీ ద్వారా లాగిన్ అవ్వాలని సూచించారు.లాగిన్ అయిన తరువాత జిల్లా, గ్రామం, పిన్‌కోడ్ వంటి వివరాలను నమోదు చేసి, గూగుల్ మ్యాప్ ద్వారా తమ నివాస స్థలాన్ని గుర్తించాల్సి ఉంటుందని తెలిపారు. కుటుంబానికి సంబంధించిన సుమారు 33 ప్రశ్నలకు సమాధానాలు నమోదు చేయాల్సి ఉంటుందని చెప్పారు.అన్ని వివరాలు నమోదు చేసిన తరువాత వాటిని మరోసారి పరిశీలించి సమర్పించవచ్చని తెలిపారు. సమర్పణ అనంతరం 11 అంకెల ఐడి నెంబర్ జనరేట్ అవుతుందని, ఆ ఐడిని భద్రపరచుకోవాలని సూచించారు. అనంతరం క్షేత్రస్థాయిలో ఎన్యుమరేటర్ ఇంటికి వచ్చినప్పుడు ఆ ఐడి నెంబర్ చూపించినట్లయితే, వారు ధృవీకరించి ఫైనల్ చేస్తారని పేర్కొన్నారు.జిల్లా ప్రజలు ఈ సౌకర్యాన్ని వినియోగించుకుని స్వీయ గణనలో చురుకుగా పాల్గొనాలని ఆయన కోరారు.ఈ సమావేశంలో జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి సత్యనారాయణ రెడ్డి, స్టాటిస్టికల్ ఆఫీసర్ రామ్ దయాకర్ రెడ్డి పాల్గొన్నారు.

# కలెక్టరేట్‌లో ఘనంగా వాసవిమాత జయంతి



**ప్రజాపక్షం/హనుమకొండ :** ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి కార్యక్రమాన్ని హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వాసవి మాత చిత్రపటానికి అదనపు కలెక్టర్ ఎన్ రవి, ఆర్యవైశ్య ప్రతినిధులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎన్.రవి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం వాసవి మాత జయంతిని అధికారికంగా నిర్వహిస్తుందన్నారు. ఆర్య వైశ్యులు సమాజంలో ఎన్నో రకాలైన సేవా కార్యక్రమాలను నిర్వహిస్తుంటారని అన్నారు. ఆర్యవైశ్యులు ఎంతో మహత్తరమైనటువంటి సేవా కార్యక్రమాలతో పేద కుటుంబాలకు సహాయం చేస్తుంటారని అన్నారు. ఆర్యవైశ్యులు మున్ముందు కూడా అనేక సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు. ఆర్యవైశ్యులందరికీ వాసవి మాత జయంతి శుభాకాంక్షలని తెలియజేశారు. ఈ సందర్భంగా పలువురు ఆర్యవైశ్యులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తమగ ఆరాధ్య దైవమైన వాసవి కన్యకా పరమేశ్వరి మాత జయంతిని అధికారికంగా నిర్వహిస్తున్నందుకు ఆర్యవైశ్యుల పక్షాన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా పర్యాటక శాఖ అధికారి శివాజీ, జిల్లా యువజన క్రీడ అధికారి కొత్త ప్రశాంత్, ఆపోపా జిల్లా అధ్యక్షులు దొంతుల ఈశ్వరయ్య, కార్యదర్శి భాస్కర్ రావు, ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు తోట సురేష్, కార్యదర్శి దొడ్డ మోహన్ రావు, వాసవి క్లబ్ అధ్యక్షులు ప్రకాష్, కోశాధికారి వీరయ్య, గంప రజిత, పోకల దేవి, మహిళా అధ్యక్షురాలు జ్యోతి, మహాసభ ప్రెసిడెంట్ అంచూరి విజయ్ కుమార్, ఏసీపీఎస్ ప్రెసిడెంట్ నాగమల్ల మధుకర్, ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు చకిలం రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## అమెరికాలో వాసవి జయంతి వేడుకలు

**ప్రజాపక్షం/నెక్కొండ:** అమెరికాలోని ఇలినాయిస్ రాష్ట్రంలో ఆర్యవైశ్య కుటుంబం భక్తిశ్రద్ధలతో వాసవి కన్యకాపరమేశ్వరి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించింది. బిలిదె శ్రీకాంత్, సింధుజ దంపతులు తమ ఒకటిన్నర సంవత్సరాల చిన్నారి క్రితికకు వాసవి కన్యకాపరమేశ్వరి అలంకరణ వేషం వేయించి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. పారంపర్య వస్త్రాలు, ఆభరణాలతో చిన్నారిని దేవి రూపంలో అలకరించి పూజలు నిర్వహించారు. సోదరుడు విశ్రుద్, కుటుంబ సభ్యులు, సన్నిహితులు పాల్గొని అమ్మవారిని భక్తి శ్రద్ధలతో ఆరాధించారు. విదేశాల్లోనూ తమ సాంప్రదాయాలను కొనసాగిస్తూ పండగను జరుపుకోవడం విశేషంగా నిలిచింది. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వాసవి కన్యకాపరమేశ్వరి జయంతిని రాష్ట్ర పండగగా ప్రకటించినందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆర్యవైశ్యుల ఆత్మగౌరవానికి ఇది గుర్తింపని పేర్కొన్నారు. విదేశాల్లో నివసిస్తున్నప్పటికీ భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలను పరిరక్షించడంలో ఇలాంటి వేడుకలు ఆదర్శంగా నిలుస్తాయని పాల్గొన్న వారు కుక్కాడపు పవన్, మానస, గన్నారపు అరవింద్, అనిరుద్, ప్రహిత దంపతులు అభిప్రాయపడ్డారు.

## సిఎం, భట్టి, పొన్నం చిత్ర పటాలకు ఆర్‌టిసి కార్మికుల క్షీరాభిషేకం

**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** తెలంగాణ ఆర్‌టిసి కార్మికుల సమస్యలపై ప్రభుత్వం తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయానికి ఆనందం వ్యక్తం చేస్తూ శనివారం హనుమకొండ జిల్లా కేంద్రంలోని ఆర్‌టిసి డిపో వద్ద కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆర్‌టిసికార్మికులతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి చిత్రపటాలకు క్షీరాభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ, గత పాలకుల హయాంలో ఆర్‌టిసి కార్మికులు సమ్మెకు దిగినా వారి సమస్యలను పట్టించుకున్న దాఖలాలు లేవని విమర్శించారు. కానీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం బాధ్యతలు చేపట్టిన వెంటనే కార్మికుల సమస్యలను ప్రాధాన్యతగా తీసుకుని కేవలం రెండు రోజుల్లోనే పరిష్కరించడం విశేషమని అన్నారు.రాష్ట్ర స్థాయిలో తీసుకున్న ఈ నిర్ణయం ఆర్‌టిసి కార్మికుల జీవితాల్లో కొత్త ఆశలను నింపిందని, ఉద్యోగ భద్రత, వేతనాల సమస్యలు, సేవా నిబంధనల అంశాల్లో ప్రభుత్వం సానుకూలంగా స్పందించడం అభినందనీయమని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఆర్‌టిసిని బలోపేతం చేయడంతో పాటు కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని తెలిపారు. ఆర్‌టిసిసంస్థను మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తూ ప్రజలకు మెరుగైన రవాణా సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, కార్మికులు కూడా అదే విధంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఆర్‌టిసి కార్మికులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## పైడిపల్లిలో ఆర్‌టిసి కార్మికుల సంబరాలు

**ప్రజాపక్షం/హసన్ పర్తి :** తెలంగాణ ప్రభుత్వంఆర్‌టిసికార్మికుల చిరకాల వాంఛలను తీరుస్తూ 11 శాతం ఫిట్‌మెంట్ (పిఆర్‌సి) ప్రకటించడం, విలీన ప్రక్రియపై సానుకూల నిర్ణయం తీసుకోవడంపై హర్షం వ్యక్తం చేస్తూ హసన్‌పర్తి మండలం పైడిపల్లిలో ఆదివారం ఆర్‌టిసి కార్మికులు సంబరాలు జరుపుకున్నారు. ఈ వేడుకల్లో వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు, హనుమకొండ డిసిసి అధ్యక్షులు, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి గార్లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్మికులతో కలిసి ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. అనంతరం ఇనగాల వెంకట్రామ్ రెడ్డి మాట్లాడుతూ.. గత ప్రభుత్వం ఆర్‌టిసిని నిర్లక్ష్యం చేస్తే, నేడు కాంగ్రెస్ ప్రభుత్వం కార్మికుల కష్టాలను స్వయంగా విని సమస్యలను పరిష్కరించిందని కొనియాడారు. 11శాతం పిఆర్‌సి ఇవ్వడంతో పాటు, యూనియన్ ఎన్నికలకు అనుమతినివ్వడం ప్రజా ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు మాట్లాడుతూ ఆర్‌టిసికార్మికుల కుటుంబాల్లో ఈ నిర్ణయం కొండంత ధైర్యాన్ని నింపిందని పేర్కొన్నారు. సంబరాల అనంతరం నేతలు స్వయంగా ఆర్‌టిసిబస్సులో ప్రయాణించి, ప్రయాణికులతో ముచ్చటించారు. ఉచిత బస్సు సౌకర్యం (మహాలక్ష్మి పథకం) మరియు ఆర్‌టిసిబలోపేతంపై ప్రజల సంతృప్తిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, పెద్ద ఎత్తున ఆర్‌టిసి కార్మికులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పాము కాటుకు మూడేళ్ల బాలుడు మృతి

**ప్రజాపక్షం/ఎల్కతుర్తి :** పాము కాటుకు మూడేళ్ల బాలుడు మృతి చెందిన సంఘటన, ఎల్కతుర్తి మండలంలోని దామెర గ్రామంలో చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు స్థానిక ఎస్సై ఇ .నరసింహారావు తెలిపిన వివరాల ప్రకారం మండలం లోని దామెర గ్రామానికి చెందిన వంగ అనిల్, అనితలకు ఇద్దరు కుమారులు శనివారం చిన్న కుమారుడైన మనవిత్ యాదవ్ (3) అనే బాలుడు ఇంటి వద్ద ఆడుకుంటుండగా ప్రమాదవశాత్తు పాము కాటు వేసింది. వెంటనే బాలుడు తల్లికి చెప్పడంతో హుటా హుటిన భీమదేవరపల్లి మండలం ముల్కనూరులో ప్రైవేటు ఆసుపత్రి తీసుకు వెళ్ళగా మెరుగైన చికిత్స కోసం వరంగల్ లోని ఎంజీఎం హాస్పిటల్ 108 అంబులెన్స్‌కు సమాచారం ఇచ్చారు. తొందరగా స్పందించిన 108 సిబ్బంది బాలుడిని ఎంజీఎం ఆసుపత్రికి తరలించగా, ఎంజీఎం వైద్యులు చూసి పరిశీలించగా అప్పటికే మృతి చెందిందని నిర్ధారించారు. బాలుని మృతి చెందిన సంఘటన తెలుసుకున్న కుటుంబ సభ్యులు కన్నీటి పర్యతమై సుఖశాంద్రంలో మునిగి పోయారు. అతి చిన్న వయసు లో బాలుడు పాము కాటుకు బలి కావడం పట్ల గ్రామ ప్రజలు తీవ్ర దిగ్భ్రాంతానికి గురి అయినారు.

## దుర్గమ్మ పండుగ వేడుకల్లో పాల్గొన్న జీవిఆర్

**ప్రజాపక్షం/లింగాలఘణపురం:**మండలం లోని, సిరిపురం గ్రామంలో, దుర్గమ్మ పండుగ, శనివారం, ఆదివారం, సర్పంచ్ చీటకోరు సంపత్, గ్రామ ప్రజల ఆధ్వర్యంలో, ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి, మాజీ జెడ్పిటిసి, గుడి వంశీ రెడ్డి, దుర్గమ్మ పండుగ వేడుకల్లో పాల్గొని, ఆలయంలో, ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ ప్రజలు వారిని మర్యాదపూర్వకంగా ఆహ్వానించి, వారిని శాలులతో సన్మానించారు. అనంతరం జీవిఆర్ మాట్లాడుతూ, గ్రామ ప్రజలు సుఖ సంతోషాలతో, ఉండడం కోసం, ఐదు సంవత్సరాలకు ఒకసారి, దుర్గామాత వేడుకలను నిర్వహించుకోవడం వల్ల, ఆ తల్లి దీవెన మన కలుగుతుందని వారు తెలిపారు. జనగామ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొల్లూరి శివ కుమార్, కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు బస్వ గాని అనిల్ గౌడ్, జనగామ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్, బుషిగంపల ఆంజనేయులు, మాజీ సర్పంచ్ బొట్ల భాస్కర్, దేవరాయ రాజు , నెల్లుట్ల గ్రామ శాఖ అధ్యక్షులు, బత్తిని అశోక్ కుమార్ గౌడ్, బొజ్జం ఆనంద్, గండి శీను పాల్గొన్నారు.

## ప్రభుత్వ సంపదను కాపాడండి

**ప్రజాపక్షం/మహాదేవపూర్:**అన్యాక్రాంత మౌతున్న ప్రభుత్వ సంపదను కాపాడాలని బిఆర్ఎస్ పార్టీ మంథని మహిళా ఇంచార్జి కేదారి గీతాబాయి ఆదివారం ప్రకటనలో అధికారులను కోరారు.మండలకేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలకు సంబందించిన విలువైన కలప సామాగ్రి ఎలాంటి బహిరంగ వేలం వేయకుండా అక్రమంగా తరలించారని ఆరోపించారు.ప్రభుత్వ సంపద బహిరంగ వేలం వేసాక వచ్చే సొమ్మును ప్రభుత్వ ఖాతాలో జమచేయాలి అలా కాకుండా స్వంతంగా వాడుకున్నారని ఆరోపించారు. నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా తరలించిన కలపను తిరిగి పాఠశాలకు చేర్చాలని డిమాండ్ చేసారు.

# శాసనమండలి సభ్యులుగా కోదండరాం, అజారుద్దీన్‌లను గవర్నర్ ఆమోదించడం హర్షణీయం

### బిసి హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్రాములు

**ప్రజాపక్షం/ వరంగల్ :** తెలంగాణ రాష్ట్ర శాసనమండలి సభ్యులుగా ప్రొఫెసర్ కోదండరాం, అజారుద్దీన్ లను రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా ఆమోదించడం పట్ల బిసి హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు తాటిపాముల వెంకట్రాములు హర్షాన్ని వ్యక్తం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గవర్నర్ కోటా ఎమ్మెల్సీల విషయంలో ప్రభుత్వ సిఫారసులను సుదీర్ఘ కాల నిరీక్షణ అనంతరమైన గవర్నర్ ఆమోదించడం శుభపరిణామమన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమంలో ప్రొఫెసర్ కోదండరామ్ నిర్వహించిన పాత్ర చారిత్రాత్మకమైనదన్నారు. జెఎసి చైర్మన్ గా తెలంగాణ రాష్ట్ర సాధనకు కలిసి వచ్చిన రాజకీయ పార్టీలను ప్రజా సంఘాలను సామాజిక ప్రజాస్వామిక శక్తులను ఏకతాటి మీదికి తెచ్చిన ఘనత కోదండరామ్‌కే దక్కిందన్నారు. రాష్ట్ర సాధన కోసం ప్రదర్శనలు, ధర్నాలు, రాస్తారోకోలు, రైలు రోకోలు, బంద్‌లు, నిరాహార దీక్షలు, నిరసన దీక్షలు, సకల జనుల సమ్మె, మిలియన్ మార్చ్ లాంటి అనేక పోరాటాలను జయప్రదంగా నిర్వహించడంలో, కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవడంలో కోదండరాం నిర్వహించిన పాత్ర ఎనలేనిదన్నారు. రాష్ట్ర సాధన అనంతరం రాష్ట్ర అభివృద్ధి సామాజిక న్యాయం కోసం, కార్మిక, కర్షక, ఉద్యోగుల, నిరుద్యోగుల, ప్రజా హక్కుల కోసం నిరంతరం కృషి చేస్తున్న వారికి శాసనమండలి సభ్యులుగా ఆలస్యంగానైనా అవకాశం రావడం సంతోషదాయకమన్నారు. క్రీడా రంగంలో విశిష్ట సేవలందించిన అజారోద్దీన్ కు గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా అవకాశం రావడం స్వాగతించదగినదన్నారు. కోదండరాం, అజారుద్దీన్ ప్రజా సమస్యలపై స్పందించి శాసనమండలిలో బయట గళం విప్పడం ద్వారా ప్రజా మన్ననలను పొందుతారని ఆశిస్తూ వారికి అభినందనలు తెలుపుతున్నామన్నారు.

# సామాజిక న్యాయం రాజ్యాధికార సాధనకై సమరం

### ఎవరి కులం ఎంతో వారికంత వాటా కావాలి బిసిరాజ్యాధికారం సాధించడమేజెఏసి లక్ష్యం రాష్ట్ర బిసి, ఎస్‌సి ఎస్‌టిజెఏసి చైర్మన్ డాక్టర్ విశారదన్ మహారాజ్




**ప్రజాపక్షం/భూపాలపల్లి :**బిసి, ఎస్‌సి, ఎస్‌టి రాజ్యాధికారమే లక్ష్యంగా జెఏసి సంఘాలు పనిచేస్తాయని ధర్మ సమాజ పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర బిసి, ఎస్‌సి, ఎస్‌టి జేఏసీ చైర్మన్ డాక్టర్ విశారదన్ మహారాజ్ తెలిపారు. ఆదివారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లోని బాలాజీ కన్వెన్షన్ హాల్లోబిసి, ఎస్‌సి, ఎస్‌టి జేఏసీ ఆవిర్భావ సదస్సుకు విశారదన్ మహారాజ్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ, రాష్ట్రంలో 90 శాతం ఉన్న బిసి, ఎస్‌సి, ఎస్‌టి కులాలు ఎవరికి ఎంత వాటో అంత వాటా రావాలని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కులాలు లెక్కపెట్టి విడుదల చేసినంత మాత్రాన సరిపోదని, ఈ దేశ సంపదని భూమిని, రాజ్యాన్ని ఆయా కులాల జనాభా నిష్పత్తి ప్రకారం భూమిని రాజ్యాన్ని సంపదని పంచాలన్నారు. కేవలం ఒకే ఒక్క 10 శాతం ఉన్న రెడ్డి కులానికే అప్ప చెబుతు న్నాడని మండిపడ్డారు. ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే,మంత్రులు పదవుల్ని అగ్రవర్ణాలకే కట్టబెడుతున్నారని ఆరోపించారు. ప్రజలందరికీ అన్నింటిపై హక్కు రావాలని బిసి, ఎస్‌సి, ఎస్‌టి జాక్ తెలంగాణలో నిరంతరం యుద్ధం చేస్తుందన్నారు. అంతిమంగా తెలంగాణలో 90 శాతం బిసి, ఎస్‌సి,ఎస్‌టి లకు రాజ్యాధికారం సాధించడానికి మా పోరాటం జరుగుతుందని అన్నారు. ఈ అంతిమ యుద్ధంలో బిసిలంతా ఐక్యమై కలసి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాలమూరు యూనివర్సిటీ ప్రొఫెసర్ నాదం కుమారస్వామి, బిసి, ఎస్‌సి, ఎస్‌టి జాక్ రాష్ట్ర అధ్యక్షుడు రాఘవేంద్ర ముదిరాజ్, సభాధ్యక్షుడు జోగు బుచ్చయ్య, ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అజ్మీర సమ్మయ్య, తెలంగాణ విద్యా వంతుల వేదిక జిల్లా అధ్యక్షులు రాదండి దేవేందర్, దుగ్యాల స్వామి, ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షులు చంద్రగిరి, శంకర్, రజక సంఘం జిల్లా అధ్యక్షులు, భీమనాదని సత్యనారాయణ, పొదిల సాయి బాబా, మేకల సుమన్, కొత్తూరు రవీందర్, చిట్యాల శ్రీనివాస్, అశోక్, రమేష్, రవీందర్, బిసినాయకులు పాల్గొన్నారు.


## ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశం

**ప్రజాపక్షం/వాజేడు:**ములుగు జిల్లా వాజేడు మండల పరిధిలోని జగన్నాధపురం గ్రామంలో ప్రజా ప్రభుత్వం పంపిణీ చేసిన ఇందిరమ్మ ఇళ్ళను కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా కార్యదర్శి ఆధ్వర్యంలో కొంగాల సర్పంచ్ కళ్యాణి చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి ఆదివారం ప్రారంభించారు. జగన్నాపురం గ్రామంలోని రొడ్డ అశోక్, బద్ది శ్రీకాంత్ చెందిన రెండు ఇండ్లను ప్రారంభించారు. నూతనంగా గృహప్రవేశం చేసిన దంపతులకు కాంగ్రెస్ పార్టీ తరపున నూతన వస్త్రలు అందించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి కాకర్లపూడి విక్రాంత్ మాట్లాడుతూ, ప్రజా ప్రభుత్వం నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి గూడు లేని వారికి నీడను కల్పించడం జరిగిందని ఆయన అన్నారు. ప్రజా శ్రేయస్ కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రజా ప్రభుత్వం చేపట్టడం జరుగుతుందని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కొంగల ఉపసర్పంచ్ నగేష్, నాగారం మాజీ సర్పంచ్ తల్లడి ఆదినారాయణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఖాళీ కృష్ణ, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్‌టిసి విలీనంపై హర్షం

**ప్రజాపక్షం/భూపాలపల్లి :**తెలంగాణ ఆర్‌టిసి కార్మికుల దశాబ్దాల కలను నెరవేరుస్తూ ఆర్‌టిసిని ప్రభుత్వంలో విలీనం చేయడం, 11 శాతం పీఆర్సీ ప్రకటించడంతో పాటు అన్ని డిమాండ్లను నెరవేర్చిన రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌక్ వద్ద డిపో వద్ద సంబరాలుఆర్‌టిసి కార్మికులతో సంబరాలు ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు బట్టు కరుణాకర్ నేతృత్వంలో పలువురు నాయకులు, కార్యకర్తలు, ఆర్‌టిసి కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, దుద్దిల్ల శ్రీధర్ బాబు, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరై మాట్లాడుతూ,ఆర్‌టిసి కార్మిక సోదరులకు ఇది చారిత్రక రోజు, మాటలు చెప్పి మోసం చేసిన గత పాలకుల కళ్ళు తెరిపించిన రోజుఅని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవ, డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క సహకారం, రవాణా మంత్రి పొన్నం ప్రభాకర్ కృషితో నేడు ఆర్‌టిసివిలీనం, 11పిఆర్‌సి సాకారమయ్యాయని, ఇది కార్మిక పక్షపాత ప్రభుత్వానికి నిదర్శనం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ఇస్లావత్ దేవన్, జిల్లా వైస్ ప్రెసిడెంట్ ప్రధాన కార్యదర్శి కార్యదర్శులు రాజిరెడ్డి, భువన సుందర్, రాజయ్య, సమ్మయ్య, స్వప్న రెడ్డి, లక్ష్మి వెంకీ యాదవ్, మధు వంశీ, దొడ్డికి స్థయ్య, పంతకాని సమ్మయ్య, అన్నపురెడ్డి మహేష్ రెడ్డి, దాసరి శ్రీహరి, వెన్నెల రవీందర్, ప్రేమ్ కుమార్, భూపాలపల్లి మున్సిపల్ చైర్మన్ బుర కొమురయ్య, వైస్ చైర్మన్ అంబాల శీను కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## జనగణన 2027లో స్వీయగణనకు నేటి నుండే అవకాశం : కలెక్టర్



**ప్రజాపక్షం/జనగామ :** జిల్లాలో జనగణన 2027 కార్యక్రమంలో భాగంగా స్వియ గణన ప్రక్రియకు నేటి నుండే అవకాశం కల్పించినట్లు ప్రజలు ఈ అవకాశం సద్వినియోగం చేసుకుని తమ కుటుంబ వివరాలను స్వయంగా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తెలిపారు. జనగణన 2027లో భాగంగా ఏప్రిల్ 26 నుండి మే 10 వరకు నిర్వహించనున్న స్వియ గణనపై ఆదివారం కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్‌లో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ ప్రతినిధులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వియ గణన ప్రక్రియ నేటి నుండి మే 10 వరకు అందుబాటులో ఉంటుందని, ఈ కాలంలో ప్రజలు తమ ఇంటి వివరాలు, కుటుంబ సభ్యుల సమాచారం, సౌకర్యాలు మొదలైన అంశాలను అధికారిక వెబ్ పోర్టల్ ద్వారా సులభంగా నమోదుచేయవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో సీపీవో చిన్న కోట్య నాయక్, ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా, ప్రతినిధులు పాల్గొన్నారు.

## గ్రానైట్ పరిశ్రమలో కార్మికుడు మృతి

**ప్రజాపక్షం /ఎల్కతుర్తి:**ఎల్కతుర్తి మండల కేంద్రంలోని గ్రానైట్ పరిశ్రమలు పనిచేస్తూ ప్రమాద వశాత్తు ఓ మెకానిక్ మృతి చెందాడు ఎస్సైఈ నరసింహారావు తెలిపిన వివరాల ప్రకారం. ఉత్తర ప్రదేశ్ రాష్ట్రం ఘాజీపూర్ కు చెందిన దేవేందర్ కుమార్ ఎల్కతుర్తి లోని దుర్గా ఇంజనీరింగ్ వర్క్ షాప్ లో మెకానిక్ గా పని చేస్తున్నాడు. అయితే శనివారం సాయంత్రం యశోద గ్రానైట్ కంపెనీ లో వైర్ న కటింగ్ యంత్రం మరమ్మత్తులు చేసేందుకు వెళ్ళాడు, రిపేర్ చేస్తూ ఉండగా ప్రమాదవశాత్తు అతనిపై యంత్రం పడడం తో తీవ్ర గాయాలు అయ్యాయి. వెంటనే అతని చికిత్స నిమిత్తం జమ్మికుంట లోని ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకెళ్లగా, అతని పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. మృతుడి మేనత్త కొడుకు దేవేందర్ ప్రతాప్ ఫిర్యాదు మేరకు దుర్గా ఇంజనీరింగ్ షాప్ యశోద గ్రానైట్ కంపెనీల పై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## నూతన ఎస్ఐగా బానోతు వెంకన్న..

**ప్రజాపక్షం/నర్సింహులపేట:**నర్సింహులపేట నూతన ఎస్సైగా బానోతు వెంకన్న ఆదివారం బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా నూతన ఎస్సై మాట్లాడుతూ..మండల ప్రజలకు అందుబాటులో ఉంటూ శాంతి భద్రతలు పరిరక్షించడానికి కృషి చేస్తానని అలాగే శాంతి భద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు.మండలంలో ఎలాంటి ఫిర్యాదులు ఉన్న నేరుగా పోలీస్ స్టేషన్‌లో సంప్రదించాలన్నారు.అసాంఘిక కార్యకలాపాలు ,జూదం,అక్రమ మద్యం,మాదకద్రవ్యాలు తదితర వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు.ఈ సందర్భంగా పోలీసు సిబ్బంది,పలువురు లీడర్లు నూతన ఎస్సైకి శుభాకాంక్షలు తెలిపారు. కాగాగతంలోఇక్కడపనిచేసిన మాలోతు సురేష్ బదిలీపై వెళ్లా రు.

## కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ ఎన్నిక..

**ప్రజాపక్షం/నర్సింహులపేట:**నర్సింహులపేట గ్రామ కాంగ్రెస్ నూతన కమిటీని ఎమ్మెల్యే రాంచంద్రునాయక్ ఆదేశాల మేరకు ఆదివారం కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.గ్రామ శాఖ అధ్యక్షుడిగా మంచినీళ్ల రఘును,ఉపాధ్యక్షుడిగా బత్తుల రమేష్, ప్రధాన కార్యదర్శిగా దోమల యాదగిరిలను ఎన్నుకున్నా రు. అనంతరం నూతనంగా ఎన్నికైనా అధ్యక్షులు మాట్లాడుతూ..తన పై నమ్మకం ఉంచి గ్రామ అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు సర్వదా ఎల్లప్పుడు పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని పార్టీ ఆదేశాల మేరకు ప్రతి ఒక్కరిని కలుపుకొని పోతానని తెలిపారు.తన ఎన్నికకు సహకరించిన ప్రతి కార్యకర్తకు పేరుపేరున కృతజ్ఞతలు తెలియాజేశారు.కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు జినుకల రమేష్,సర్పంచ్ పెదమాముల యాకయ్య,ఉపసర్పంచ్ కాస యాకయ్య,గౌని యాదగిరి,పొన్నం శ్రీకాంత్,శ్రీనివాస్, వెంకన్న, కొంపెల్లి యాకయ్య,గోపి,సంపత్,బారీ రమేష్ పాల్గొన్నారు.

## బాధితునికి శ్రీనివాస్ రెడ్డి చేయూత

**ప్రజాపక్షం/రాయపరి:**మండలంలోని జయరాం తండా(ఎస్) గ్రామానికి చెందిన బాధవత్ నరేష్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి, హాస్పటల్‌లో చికిత్స తీసుకొని, ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా ఆదివారం బాధితున్ని ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి పరామర్శించి రూ.5వేల ఆర్థికసాయం అందజేసి చేయూతనిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు లేతాకుల రంగారెడ్డి, ఐత రాంచందర్, బాధవత్ బాలు, బాధవత్ సుమన్, బాధవత్ బాద్రు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి 333వ ఆరధనోత్సవం

**ప్రజాపక్షం/మరిపెడ:**తెలుగు రాష్ట్రల్లో ప్రసిద్ధి చెందిన స్వామిజీ ఆధ్యాత్మికవేత్త భవిష్యవాణి చెప్పిన పోతూలురి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి 333వ ఆరాధన మహోత్సవం,జీవసమాధి అయిన రోజు పురస్కరించుకోని ఆదివారం మహబుబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలో తాందురి రమేష్ జ్యువెలరి షాప్‌లో స్వామి వారి చిత్రపటనికీ పూల మలావేసి,నైవేద్యం సమర్పించి ఘనంగా నిర్వహించారు.ఈ సంధర్బంగా రమేష్ మట్లడుతూ బ్రాహ్మం గారి భోదనలు నేటికి అదర్శనీయమని,అయన చేప్పిన భవిష్యవాణి నేటికి నిజం అవుతున్నయని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎర్రోజు అమృత చారి,మెత్కురి రవి,బాణాల సతీష్,మాలి గణేష్,వినోద్, సతీష్, సచిన్, తదితరులు పాల్గోన్నారు.

## ఉల్లేపల్లిలో సీసీరోడ్ల అభివృద్ధి పనులు ప్రారంభం

**ప్రజాపక్షం/మరిపెడ:**మహబుబాబాద్ జిల్లా మరిపెడ మండలం ఉల్లేపల్లి గ్రామంలో ఆదివారం మహాత్మగాంధీ గ్రామీణా ఉపాధి హామి ఫథకం క్రింద మంజురైన 5.5 లక్షల రూపాయల సీసీ రోడ్డు పనులను గ్రామ సర్పంచ్ నవీలే కళమ్మ వెంకన్న శంఖుస్థాపన చేసి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మెర వెంకన్న,మాజీ సర్పంచ్ ప్రభకర్,మాజీ ఉప సర్పంచ్ సునిత వీరన్న, వెంకన్న, సత్యనారయణ, బాబు, రామన్న, రామచంద్రు, తిరుమతరావు, సత్యనారయణ, తదితరులు పాల్గోన్నరు.

## జనగామ డీసీపీ ఆఫీస్‌లో ఘనంగా వాసవి మాత జయంతి వేడుకలు

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి చిత్రపటానికి డీసీపీ రాజమహేంద్ర నాయక్ పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి కార్యక్రమాన్ని డీసీపీ ఆఫీస్‌లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. నివాళులు అర్పించిన వారిలో సంపత్, ప్రసాద్, రవి, శ్రీను, గన్‌మెన్ శ్రీను, ఏఆర్ గాడ్ సిబ్బంది పాల్గొన్నారు

# వేసవి శిక్షణ శిబిరం ప్రారంభం



**ప్రజాపక్షం/నర్సింహులపేట:**మండలంలోని జయపురం గ్రామంలో వేసవి క్రీడా శిబిరాన్ని ఎస్సై మాలోతు సురేష్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ..నెల రోజుల పాటు సాగే ఈ శిబిరాన్ని శ్రీరాం సిటీ యూనియన్ ఫైనాన్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రవీణ్ కుమార్,గ్రామస్థులు సహకారంతో నిర్వహించడం ఎంతో అభినందనీయమన్నారు.రిటైర్డ్ వ్యాయామ ఉపాధ్యాయులు,కోచ్ నెలకుర్తి వీరారెడ్డి ఆద్వర్యంలో విద్యార్థులకు వాలీబాల్, క్రీడలు నేర్పించడం జరుగుతుందని తెలిపారు.గ్రామానికి చెందిన కీర్తిశేషులు వంగాల సుదర్శన్ రెడ్డి,వంగాల రాంచంద్రా రెడ్డి జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం ఈ క్రీడలకు సహకారం అందించడం జరుగుతుంది.ప్రతి ఒక్క క్రీడాకారుడు ఈ వేసవి శిబిరాన్ని సద్వినియోగం చేసుకొని తమకు నచ్చిన క్రీడల్లో నైపుణ్యం పొందాలని ఎస్సై చెప్పారు.కార్యక్రమంలో హెచ్ఎం ఓరుగంటి వెంకటయ్య,రఘోత్తమ రెడ్డి,శ్రీరాం సిటీ యూనియన్ ఫైనాన్స్ జీఎం శ్రీనివాస్ రెడ్డి,రిజినల్ మేనేజర్ ఇమామ్ పాషా,బండి రమేష్,అశోక్ రెడ్డి,ఉప సర్పంచ్ వేణు,ఇమ్మడి కృష్ణమూర్తి,రావుల శ్రీనివాస్,మందుల రామ్మూర్తి,మందుల యాకుబ్ పాల్గొన్నారు.

# గ్రామ నూతన కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడిగా నిమ్మల శ్రీను



**ప్రజాపక్షం/నర్సింహులపేట:**నర్సింహులపేట గ్రామ నూతన యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా నిమ్మల శ్రీను యాదవ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు మండల పార్టీ అధ్యక్షులు జినుకల రమేష్ తెలిపారు.ఆదివారం వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో కార్యకర్తల సమావేశం నిర్వహించి యూత్ కాంగ్రెస్ అధ్యక్షున్ని ఎన్నుకున్నారు.పార్టీ కోసం గత కోన్ని ఏళ్లుగా పని చేసిన శ్రీనును కార్యకర్తలు గుర్తించి ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు.కాగా తన ఎన్నికకు సహకరించిన పార్టీ పెద్దలకు,కార్యకర్తలకు యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నిమ్మల శ్రీను కృతజ్ఞతలు తెలియజేశారు.పార్టీలో ప్రతి ఒక్కరిని కలుపుకొని పోతూ సంస్థగతంగా పార్టీ అభివృద్ధికి పాటుపడతానని చెప్పారు.

# ఆటో ప్రమాద బాధితుడికి పూర్వ విద్యార్థుల అండ



**ప్రజాపక్షం / సంగెం :**ఆపదలో ఉన్న తోటి మిత్రుడికి ఆ చిన్ననాటి స్నేహితులు ఆపద్బాంధవులయ్యారు. సంగెం మండలంలోని ముమ్మడివరం గ్రామానికి చెందిన అవనిగంటి సారంగం కుటుంబ పోషణ కోసం ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు. కాగా, ఇటీవల జరిగిన ఓ ఆటో ప్రమాదంలో సారంగం తన కాలును కోల్పోయాడు. ఇంటికి పెద్ద దిక్కైన సారంగం మంచానికే పరిమితం కావడంతో ఆ కుటుంబం ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటోంది.ఈ విషయంతెలుసుకున్న సంగెం ఉన్నత పాఠశాల 19921993 పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు చలించిపోయారు. కష్టకాలంలో మిత్రుడికి అండగా నిలవాలని నిర్ణయించుకున్నారు. తోటి స్నేహితులంతా కలిసి చందాలు పోగుచేసి, సారంగం ఇంటికి వెళ్లి పరామర్శించారు. అనంతరం అతడి కుటుంబానికి రూ.25,000 నగదును ఆర్థిక సాయంగా అందజేశారు. ఆపదలో ఆదుకున్న స్నేహితుల ఔదార్యానికి బాధితుడి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు మునుకుంట్ల కోటేశ్వర్, గన్ను సంపత్, మెట్టుపల్లి కుమారస్వామి, బొజ్జ సురేశ్, మచ్చిక వెంకటేశ్వర్లు, మడత భాస్కర్, రౌతు రమేష్, మడత సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

# భద్రకాళీ అమ్మవారికి హరిద్రోత్సవం, బలి ఉత్సవం



**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:**వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళి దేవస్థానంలో శ్రీ భద్రకాళి భద్రేశ్వరుల కళ్యాణాలు, బ్రహ్మోత్సవాలు ఆదివారానికి ఎనిమిదవ రోజుకు చేరుకున్నాయి. అమ్మవారికి ఉదయం 4గంటలకు నిత్యాహ్నికం నిర్వహించి చతుస్థానార్చన తర్వాత అమ్మవారికి హరిద్రోత్సవం, బలి ఉత్సవం నిర్వహించారు. ఉభయదాతలైన తెలంగాణ గౌడ సంఘం వారి ఆహ్వానం మేరకు అనేక మంది గౌడ కులస్తులు ఆలయానికి విచ్చేసి అమ్మవారి సేవలో పాల్గొన్నారు. ముందుగా అమ్మవారికి పట్టుబట్టలు, పూలు, పండ్లు అన్ని శిరస్సు మీద ధరించి మేళ తాళాలతో వేద మంత్రాలతో గుడిలోకి ప్రవేశించి అమ్మవారికి సమర్పించారు. అమ్మవారికి శోడషోపచారపూజ జరిపి అమ్మవారి అనుజ్ఞ గైకొని స్నపన మండపంలోకి వచ్చి అమ్మవారికి అభిషేకం నిర్వహించారు. అనంతరం వందల మంది నారీమణులచే అమ్మవారికి కుంకుమార్చన జరిపారు. ఆ తర్వాత గ్రహముఖం, దుర్గాహోమం, లక్ష్మీ హోమాదులు జరుపబడ్డాయి. అటుపిమ్మట అమ్మవారికి హరిద్రోత్సవం, అమ్మవారికి బలి ఉత్సవం జరిగింది. ఆదివారం గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బొనగాని యాదగిరి గౌడ్ ఆధ్వర్యంలో ఈ రోజు కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఆలయానికి విచ్చేసిన భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్, బిసి సంక్షేమ సంఘం అధ్యక్షులు బైరి రవికృష్ణ గౌడ్, యువజన సంఘం అధ్యక్షులు ఎరుకొండ పవన్ గౌడ్, కార్పొరేటర్ పోశాల పద్మ స్వామి గౌడ్, మాజీ కార్పొరేటర్ నాగపురి సంజయ్ కల్పన, రాష్ట్ర కార్యదర్శి కుమారస్వామి గౌడ్, దూలం శ్రీనివాస్, వివిధ జిల్లాల నుండి అనేక మంది గౌడ ప్రముఖులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ వాసవి మాత జయంతి ఉత్సవాలు

**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:**శ్రీ వాసవి మాత అమ్మవారి జయంతి సందర్భంగా వరంగల్ నగరంలోని గోపాలస్వామి గుడి సమీపంలో ఉన్న శ్రీ వేణుగోపాలస్వామి దేవస్థానంలో పోల ఉమామహేశ్వర గురుస్వామి ఆధ్వర్యంలో అమ్మవారి జయంతిని పురస్కరించుకొని అర్చనలు, కుంకుమ పూజలు చేశారు. సంఘం సభ్యులకు, భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో బెజుగం రజినీకాంత్, వెలగదుల రమేష్, కుంచం వీరభద్రం, కొత్త వెంకటకృష్ణ, దివ్వెల నాగరాజు, పాలరావు పనేష్, దివ్వెల శ్రీనివాస్, నీల రాజన్న, మహిళా భక్త బృందం కొత్త మాధవి, పాలరావు వనజ, శిరీష బచ్చు రాధిక, నగబోతు శ్రీదేవి, కార్యవర్గ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

### మంగపేటలో

**ప్రజాపక్షం/మంగపేట :**మంగపేట మండలం కమలాపురం గ్రామంలోని ఆదివారం మంగపేట ఆర్య వైశ్య సంఘము అద్వర్యంలో సీతారామాచంద్ర స్వామి ఆలయంలో అంగరంగ వైభావంగా శ్రీ వాసవి కన్యాకాపరమేశ్వరి అమ్మవారి జయంతి వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమం అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు భక్తి పారవశ్యంతో నిర్వహించారు. అనంతరం భక్తులకు మహా అన్నప్రసాద వితరణ జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు ఇరుకుల్ల రమేష్ మాట్లాడుతూ గత సంవత్సరం సంఘ సభ్యులతో దాదాపు 400 మంది పెనుగొండకు వెళ్ళి అమ్మవారి దర్శనం చేసుకున్నామని, ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించి దేవస్థానం ముందు ప్రజలకు ప్రసాద వితరణ అలాగే ఈ సంవత్సరం మా కుల దైవం అయినటువంటి శ్రీ వాసవి మాత అమ్మవారి ఉత్సవాల్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా గుర్తించి రాష్ట్ర ప్రభుత్వ పండగగా ప్రకటించినందుకు మా సంఘం తరుపున తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సిద్ధంశెట్టి వైకుంఠం సిద్ధంశెట్టి శ్రీనివాసరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్ధం శెట్టి లక్ష్మణరావు, మంగపేట మండలం ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుసిద్ధంశెట్టి కనకారావు, ప్రధాన కార్యదర్శి ఆనంతుల రవి గుప్తా, కోశాధికారి సింగిరికొండ శ్రీనివాస్, నేరెళ్ల బతకయ్య నర్సయ్య, శ్రీనివాస్ సత్యం, మానాల అజిత్, సిద్ధంశెట్టి, ఆనందం వెంకటేశ్వర్లు, సుదీర్ కుమార్, క్రిష్ణమూర్తి పాల్గొన్నారు.

### వరంగల్ పోలీస్ కమిషనరేట్

**ప్రజాపక్షం/వరంగల్ క్రైమ్ :** ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి కార్యక్రమాన్ని వరంగల్ పోలీస్ కమిషనరేట్ లోని పరిపాలన విభాగం భవనంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వాసవి మాత చిత్రపటానికి అదనపు డీసీపీలు రవి, సురేష్, శ్రీనివాస్, ఏసీపీ సురేంద్ర పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో అదనపు డీసీపీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం వాసవి మాత జయంతిని అధికారికంగా నిర్వహిస్తుందన్నారు. ఆర్యవైశ్యులు ఎంతో మహత్తరమైనటువంటి సేవా కార్యక్రమాలతో పేద కుటుంబాలకు సహాయం చేస్తుంటారని అన్నారు. ఆర్యవైశ్యులు ముమ్ముందు కూడా అనేక సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు. ఆర్యవైశ్యులందరికీ వాసవి మాత జయంతి శుభాకాంక్షలని తెలియజేశారు.వాసవి మాతకు నివాళ్లు అర్పించిన వారిలో ఆర్. ఐలు శ్రీనివాస్, సతీష్, చంద్రశేఖర్, శ్రీధర్ తో పాటు ఆర్. ఎస్. ఐ లు ఇతర పోలీస్ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

### నెక్కొండలో

**ప్రజాపక్షం/నెక్కొండ:**వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని వాసవి రామలింగేశ్వర స్వామి ఆలయంలో వాసవి కన్యకా పరమేశ్వరి జన్మదినోత్సవాన్ని ఆర్యవైశ్యులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగ ఆర్యవైశ్య సంఘం ప్రముఖులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో హారతులు, అర్చనలు చేసి అమ్మవారి ఆశీర్వాదాలు కోరుకున్నారు. ఆలయం భక్తులతో కిటకిటలాడగా, ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. కార్యక్రమం విజయవంతంగా సాగిందని నిర్వాహకులలో ఒకరైన దొడ్డ విజయ్ తెలిపారు. ఈకార్యక్రమంలో రామలింగేశ్వర స్వామి ఆలయ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, నెక్కొండ మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్ష కార్యదర్శులు తాటిపల్లి శివకుమార్, దొడ్డ కవిత, మల్యాల సరస్వతి, గుమ్మడవెల్లి స్వరూప, నంగునూరు సావిత్రి, కొమురవెల్లి హైమావతి, నంగునూరు శైలజ, కొమురవెల్లి శారద, చారగొండ ఉమారాణి, చారగొండ నరేష్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## మెదక్ జిల్లా ఇన్చార్జిగా నీలం నర్సింలు నియామకం



**ప్రజాపక్షం/మెదక్ :** మున్నూరు కాపు సంఘం మెదక్ జిల్లా ఇంచార్జీ గా కామారెడ్డి పట్టణానికి చెందిన సంఘ రాష్ట్ర కార్యదర్శినీలం నర్సింలు ను నియమిస్తూ తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు పుట్టం పురుషోత్తం రావు ఉత్తర్వులు జారీ చేశారు. హైదరాబాద్ లో నిర్వహించిన ఇక్కరోజు శిక్షణ శిబిరం కార్యక్రమంలో 33 జిల్లాలకు ఇంచార్జీలను నియమించారు. ఈ నియామ కం ద్వారా జిల్లా లోని మున్నూరు కాపుల స ం క్షేమ కార్యక్రమాలకు ఒక నిర్ధిష్ట రూపం ల భించనుందని ఈ సందర్బంగా ఆయన తెలిపారు. ఈ నియామకం పై పట్టణ సంఘ సభ్యులు స ర్సింలుకు అభినందనలు తెలిపారు.

## పేదింటి వివాహానికి ఆర్థిక సహాయం

**ప్రజాపక్షం/శివ్వంపేట :** చిన్నగొట్టిముక్ల గ్రామానికి ఖలీల్ కూతురు వివాహానికి తన వంతు సహాయంగా తాజా మాజీ జడ్పీటీసీ పబ్బమహేశ్‌గుప్తా రూ. 5000 ఆదివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నరేందర్, మాజీ ఎంపీటీసీ నువ్వుల దశరథ, ఉపసర్పంచ్ పాపయ్యచారీ, పట్నం శ్రీనివాస్, పాత్‌లోత్ చిన్న మొయిన్, ఎన్.మణికుమార్, జి.శివకుమార్, సలీం, అలీం, ఇన్యూస్, అద్నాన్, మతిన్, అఫ్రోజ్, చోటు, స మీర్ తదితరులు పాల్గొన్నారు.

## మనస్తాపంతో యువకుడి ఆత్మహత్య

**ప్రజాపక్షం/పాపన్నపేట :**దంపతుల మధ్య జరిగిన వివాదంతో మనస్థాపం చెంది ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల వరిధిలోని యూసుఫ్ పేటలో శనివారం రాత్రి జరిగింది. ఎర్ర అశోక్ (30) అనే యువకుడు నాగిరెడ్డిపేట మండలం మాల్తుమ్మెద నుండి యూసుప్‌పేటకు ఐదేళ్ళ క్రితం ఇళ్ళరికం వచ్చాడు. గమనించిన కుటుంబీకులు వెంటనే, అతన్ని అంబులెన్స్ లో మెదక్ ఏరియా ఆసుపత్రి కి తరలించా రు. అక్కడకు వెళ్ళే సరికి చనిపోయినట్లు వై ద్యులు ప్రకటించారు. ఈ మేరకు కేసు న మోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీ నివాస్ గౌడ్ తెలిపారు.

## వాసవి మాత జయంతి వేడుకల్లో స్థానిక ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

**ప్రజాపక్షం/సంగారెడ్డి :** సదాశివపేట పట్టణంలోని శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో వాసవి మాత జయంతి వేడుకులను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సంగారెడ్డి ఎమ్మెల్యే చింతాప్రభాకర్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే చింతాప్రభకర్ భక్తులతో ఆర్య వైశ్య సంఘ సభ్యులతో కలిసి ఆలయంలో ఏర్పాటు చేసిన అల్పాహార కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ఎమ్మెల్యే కొంత సేపు గడిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు ,ఆర్యవైశ్య సంఘ ప్రతినిదులు ,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మహిళా బిల్లును అడ్డుకున్న పార్టీలకు మహిళలే సమాది కడుతారు

### బీజేపీ జిల్లా అధ్యక్షులు వాల్దాస్ మల్లేష్‌గౌడ్



**ప్రజాపక్షం/రామాయంపేట:** దేశాభివృద్ధిలో మహిళలను భాగస్వాములను చేసే చారిత్రాత్మక మహిళా బిల్లును అడ్డుకున్న ప్రతిపక్ష పార్టీలకు రాబోయె రోజుల్లో మహిళలే సమాది కడుతారని మెదక్ జిల్లా బిజేపి అధ్యక్షులు వాల్దాస్ మల్లేష్‌గౌడ్ అన్నారు. ఆదివారం రామాయంపేట పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాగి రాములుతో కలిసి విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. మహిళా బిల్లు ఆమోదం పొందితే చట్టసభల్లో మహిళలకు 33శాతం సీట్లు దక్కుతాయని అది సహించలేకనే ప్రతిపక్షాలు కుట్రలు పన్నాయని మల్లేష్‌గౌడ్ విమర్శించారు. సోనియాగాంధీ, ప్రియంకాగాంధీ, మమత బెనర్జీలు మహిళలు అయినప్పటికి మహిళా సాదికారతకు అడ్డుపడడం సిగ్గుచేటని వారి తీరు మహిళా లోకానికే అవమానకరం అని మండిపడ్డారు. రాబోయె రోజుల్లో చేపట్టబోయో నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) వల్ల దక్షిణాది రాష్ట్రాలకు భారీగా ప్రయోజనం చేకూరుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. డీలిమిటేషన్ ప్రక్రియ ద్వారా దక్షిణాది రాష్ట్రాల్లో 50శాతం సీట్లు పెరుగుతాయన్నారు. ప్రజలు మార్పును కోరుకుంటున్నారని నరేంద్రమోడీ నాయకత్వంలో డబుల్ ఇంజన్ సర్కార్‌తోనే అభివృద్ధి సాద్యమని వారు నమ్ముతున్నారని ఆయన అన్నారు. రామాయంపేట ప్రాంత అభివృద్ధికి బీజేపీ బలోపేతానికి కార్యకర్తలు పునరంకితం కావాలని ఈసందర్బంగా ఆయన పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్ శంకర్‌గౌడ్, అక్కన్నపేట సర్పంచు బక్కయ్యగారి యాదగిరి,మెంగర్తి సంగయ్య, శ్రీనివాస్, బానుచందర్, బండి గిరితో పాటు పాల్గొన్నారు.

## ఘనంగా వాసవి మాత జయంతి ఉత్సవాలు



**ప్రజాపక్షం/కౌడిపల్లి :**మండల కేంద్రం లో శ్రీ అభయ రామాలయంలో ఆర్యవైశ్య సంఘం జిల్లా ఉపాధ్యక్షులు యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు కౌడా శ్రీనివాస్ గుప్త ఆధ్వర్యంలో వాసవి శ్రీ కన్యకా పరమేశ్వరి మాత జయంతి ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. శ్రీ అభయ రామాలయంలో వాసవి కన్యకా పరమేశ్వరి మాత చిత్రపటానికి పూలమాలలు వేసి ఆలయ పూజారి పనింద్ర శర్మ వేదమంత్రాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వీట్లు పంపిణీ అలాగే ప్రభుత్వ హాస్పిటల్లో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షులు కౌడా శ్రీనివాస్ గుప్తా మాట్లాడుతూ ఆర్యవైశ్య కులదైవం ఆడపడుచు గా ఆరాధించబడిన వాసవి కన్యకా పరమేశ్వరి మాత ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్యవైశ్యలకు ప్రత్యేక గుర్తింపు ఇచ్చి వాసవి శ్రీ కన్యకాపరమేశ్వరి మాత జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహించడం సంతోషకరమని ఆర్యవైశ్యుల ఆర్థిక అభ్యున్నతికి తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కౌడిపల్లి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఉడతా వెంకటేశం గుప్తా, నా కాశెట్టి శ్రీనివాస్ గుప్తా, బాలరాజ్ గుప్తా, శ్రీనివాస్ గుప్తా, చుక్కాపురం ప్రశాంత్ గుప్తా, శ్రీధర్ గుప్తా, సంగమేశ్వర్ గుప్తా, శేఖర్ గుప్తా, సంతోష్ గుప్తా, మురళి గుప్తా, లక్ష్మీనారాయణ గుప్తా, భూషణం గుప్తా కాంగ్రెస్ నాయకులు కురుమ లక్ష్మణ్ మండల ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.

## మేకల కొట్టం , వడ్ల కుప్ప దగ్ధం

### పది లక్షల ఆస్తి నష్టం

**ప్రజాపక్షం/పాపన్నపేట:**అగ్ని ప్రమాద ఘటనలో నివాస గుడిసె మేకల కొట్టం వడ్ల కుప్ప దగ్ధమైన ఘటన పాపన్నపేట మండలం మిన్పూర్ గ్రామంలో ఆదివారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. ఘటనకు సంబంధించి బాధిత కుటుంబాలు గ్రామస్తులు తెలిపిన వివరాలు, మిన్పూర్ గ్రామానికి చెందిన గోదారి సాయిలు తనకున్న కొద్దిపాటి స్థలంలో నివాసగుడిసే అందులోనే మేకలకొట్టాన్ని ఏర్పాటు చేసుకొని జీవనం సాగిస్తున్నాడు. మేక పిల్లలను కొట్టంలో ఉంచి పెద్ద మేకలను మేతకు తీసుకెళ్లగా కుటుంబ సభ్యులు పొలం పనులకు వెళ్లారు. ఆదివారం మధ్యాహ్నం ప్రమాదవశాత్తు నిప్పంటుగునగా నివాసగుడిశా మేకల గొట్టం పూర్తిగా దగ్ధమైంది. ఈ ఘటనలో నాలుగు మేకపిల్లలు లక్ష రూపాయల నగదు ఇతర గృహ ఉపకరణాలు దగ్ధం అయినట్లు బాధితులు పేర్కొన్నారు. ఈ ఘటనలో సుమారు పది లక్షల ఆస్తి నష్టం సంభవించినట్లు బాధితులు కన్నీటి పర్యంతరమయ్యారు. ఇదిలా ఉండగా గుడిసెకు అనుకొని ఖాళీ స్థలంలో మిన్పూర్ గ్రామానికి చెందిన హనుమంతు కిషన్ వడ్ల కుప్పగూడా తగలబడింది. ప్రమాదవశాత్తు జరిగిన ఘటనలో గుడిసెకు అంటుకున్న మంటలు ఎగిసిపడి వడ్ల కుప్ప తగలబడింది కిషన్ కూడా సుమారు లక్ష రూపాయల వరకు నష్ట వాటిల్లినట్లు పేర్కొన్నారు. గ్రామస్తులు ఇచ్చిన సమాచారం మేరకు స్పందించిన అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన ఘటనస్థలికి చేరుకొని మంటలను ఆర్పడంతో పెద్ద ప్రమాదం తప్పినట్లు గ్రామస్తులు పేర్కొన్నారు. అగ్ని ప్రమాద ఘటనలో నష్ట పోయిన బాధితులకు ప్రభుత్వం ఆదుకోవాలని బాధితులు గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## ఏడుపాయల జాతరలో వెండి కడియాలు అపహరణకొమత్నం



**ప్రజాపక్షం/పాపన్నపేట:**ఆదివారం ఏడుపాయల వన దుర్గామాత ఆలయానికి భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చిన నేపథ్యంలో, ప్రతి ఆదివారం ప్రత్యేకంగా క్విక్ రెస్పాన్స్ టీమ్ సిబ్బందితో పాటు పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయబడుతోంది. ఈ క్రమంలో ఓ తల్లి షాపులో కొనుగోళ్లు చేస్తున్న సమయంలో, ఆమెతో ఉన్న చిన్నారిని ఓ దుండగుడు ప్రక్కకు తీసుకెళ్లి, చిన్నారి కాళ్లలో ఉన్న వెండి కడియాలను అపహరించి తన లోదుస్తుల్లో దాచుకున్నాడు. విధుల్లో అప్రమత్తంగా ఉన్న క్యూఆర్టీ సిబ్బంది ఈ ఘటనను గమనించి, వెంటనే అనుమానితుడిని అదుపులోకి తీసుకున్నారు. ప్రారంభంలో తనకు ఏమీ తెలియదని చెప్పి తప్పించుకునే ప్రయత్నం చేసినప్పటికీ, పోలీసులు అతనిని క్షుణ్ణంగా తనిఖీ చేయగా, చిన్నారి వద్ద నుంచి అపహరించిన రెండు వెండి కడియాలు అతని వద్ద లభించాయి. పోలీసులు వెంటనే ఆ వెండి కడియాలను చిన్నారి తల్లిదండ్రులకు అప్పగించారు. ఈ సంఘటనను ప్రత్యక్షంగా చూసిన భక్తులు, పోలీస్ సిబ్బంది చూపిన అప్రమత్తత, సమయస్ఫూర్తిని అభినందించారు. అనంతరం నిందితుడిని తదుపరి చట్టపరమైన చర్యల నిమిత్తం పాపన్నపేట్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. జాతరలో భక్తులు అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద వ్యక్తులు కనిపించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.

## వైభవంగా శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి ఆరాధన ఉత్సవాలు

**ప్రజాపక్షం/అల్లాదుర్గం:**అల్లాదుర్గం మండల కేంద్రంలో వెలసిన శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి 333వ ఆరాధన ఉత్సవాలు ఆదివారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త కంచరి నర్సింలు ఆధ్వర్యంలో ఉదయం 5 గంటల నుండి స్వామివారికి ప్రత్యేక అభిషేకం అఖండ పూజ జెండా ఆవిష్కరణ ఘనంగా నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ, భూత భవిష్యత్ వ ర్తమాన కాలంలో జరుగుతున్నటువంటి పరమార్ధాన్ని కాలజ్ఞానాన్ని రచించి ప్రపంచానికి అందించిన మహానుభావుడు అని స్వామి వారు రచించిన కాలజ్ఞానం ప్రకారం ఈ ప్రపంచంలో జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్భంగా భక్తులకు తీర్థ ప్రసాదాలు, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. స్వామివారి సన్నిధిలో రాత్రి భక్తులచే భజన కార్యక్రమాలు చేశారు.

## నేడు ఫర్టిలైజర్ దుఖాణాల బంద్‌కు పిలుపు

**ప్రజాపక్షం/రామాయంపేట:**ఎరువుల ఉత్పత్తిదారుల అన్యాయ విదానాలకు నిరసనగా రాష్ట్ర వ్యాప్త పిలుపులో బాగంగా రామాయంపేటలో సోమవారం ఫర్టిలైజర్ దుఖాణాలు బంద్‌కు పిలుపునిస్తున్నట్లు ఆసంఘం నాయకులు ఆగ్రోస్ రమణ పిలుపునిచ్చారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ 27న రాష్ట్ర వ్యాప్తంగా అన్ని దుఖాణాలు స్వచ్ఛందంగా మూసివేయడం జరుగుతుందన్నారు. ఎరువుల సరఫరాపై ఎఫ్‌ఓఎల్ విదానాన్ని వెంటనే అమలు చేయాలని, ఎలాంటి లింక్ ప్రొడక్ట్ లేకుండా ఎరువులు అందించాలని ఆయన డిమాండ్ చేశారు. డిమాండ్ల సాదన కోసం చేపట్టిన బంద్‌ను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. డీలర్ల సహనాన్ని కంపెనీలు, ప్రభుత్వం బలహీనతగా బావించవద్దన్నారు. ఫెర్టిలైజర్ దుఖాణాదారుల న్యాయమైన డిమాండ్లు వెంటనే పరిష్కరించాలని లేనిపక్షంలో ఆందోళనలు మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.

## పేదల సొంతింటి కల కాంగ్రెస్ తోనే సాధ్యం



**ప్రజాపక్షం/అల్లాదుర్గం:**ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకంలో ఇల్లు లేని పేదవారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తుందని మ ండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శేషారెడ్డి తెలిపారు. ఆదివారం రెడ్డిపల్లి గ్రామంలో చేన్నబోయిన మల్లమ్మ మల్లయ్య, ముప్పారం గ్రా మంలో ఎర్రోళ్ల శివ నీల నాగరాజు, ఇందిరమ్మ ఇల్లు ప్రారంభోత్స వం చేశారు. ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇల్లు కట్టుకున్న పేదవారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఐదు లక్షల రూపాయలు ల బ్ధిదారులు అకౌంట్లో ప్రభుత్వం జమ చేస్తుందన్నారు. పేదల సొ ంతింటి కల నెరవేరుస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సుభాష్ రావు, స ర్పంచుల ఫోరం అధ్యక్షుడు నరసింహారెడ్డి, ప్రధాన కార్యదర్శి బాలకిషన్, సర్పంచులు కవిత, రమ్య భూమ్ రెడ్డి, శశిధర్ వీరన్న శ్రీశైలం కురుమ మహేష్ శ్రీనివాస్ రెడ్డి శంకర్ మాన్య నాయక్ తదితరులు ఉన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

**ప్రజాపక్షం/పెద్ద శంకరంపేట :** మండల పరిధిలోని బయికాడి పద్మయ్య ఫంక్షన్ హాల్లో చిలపల్లి గ్రామ అప్తులు రాములు కుమారుని వివాహ వేడుకలకు ఆదివారం నారాయఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన వెంట మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు పెరుమాళ్ గౌడ్, సంగమేశ్వర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులను ఆశీర్వదించిన సర్పంచ్ చింత రవి

**ప్రజాపక్షం/దేవరుప్పుల:** మండలంలోని కామారెడ్డిగూడెం గ్రామానికి చెందిన ఈదునూరి శ్రీనివాస్ రెడ్డి సృజన దంపతుల కుమార్తె లోహితారెడ్డి నూతన వస్త్రాలంకరణ, కుమారుడు సాయి లోకేష్ రెడ్డి పంచల బహుకరణ వేడుకలు మండల కేంద్రంలోని భార్గవి గార్డెన్‌లో జరుగగా ఆ వేడుకలకు కామారెడ్డి గూడెం సర్పంచ్ చింత రవి హాజరై చిన్నారులను ఆశీర్వదించడం జరిగింది. వారి వెంట వార్డు సభ్యుడు ఎల్లబోయిన గిరి యాదవ్, మాజీ ఎంపీటీసీ మహ్మద్ జాకీర్, జర్నలిస్ట గుండు సుధాకర్, వెంకటేశ్వర్లు, సతీష్, భాస్కర్, శేఖర్, సతీష్, శేఖర్, గిరి, తదితరులున్నారు.

## శ్రీలక్ష్మి డాక్యుమెంట్ రైటర్స్ పాఫ్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు

**ప్రజాపక్షం/సంగారెడి:** పటాన్‌చెరు పట్టణంలోని బ్లాక్ ఆఫీస్ ప్రాంగణంలో శ్రీ లక్ష్మి డాక్యుమెంట్ రైటర్స్ షాప్ ఆద్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఎండి ఆర్ పౌండేషన్ కో ఫౌండర్ మాద్రి వృథ్వీరాజ్ పాల్గొన్నారు. వృథ్వీరాజ్ మాట్లాడుతూ తీవ్ర వేసవి కాలంలో ప్రజలకు చల్లని తాగునీరు అందించడం ఒక మంచి సేవాకార్యకరమని తెలిపారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని చలివేంద్రం ఏర్పాటు చేసిన సాయిరాం గుప్తను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను కొనసాగించాలని ఆయన ఆకాంక్షించారు. కార్మికులు ప్రయోజనం పొందుతారని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్తిరెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, కిట్టు, శివరెడ్డి, పాపా ,ప్రవీణ్, చోటు ,మధు, సాయి, ఎంపిఆర్ యువసేసన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్యుల ఆధ్వర్యంలో వాసవి మాత జయంతి వేడుకలు

**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** ఆర్యవైశ్యుల కులదైవం అయిన వాసవి మాత జయంతి వేడుకలను ఆర్యవైశ్యులు ఘనంగా నిర్వహించారు. ఆదివారం స్థానిక వైశ్య సంఘం హాలులో అధ్యక్షులు అంచూరి యుగంధర్, కోశాధికారి ఇమ్మడి అశోక్, మహిళలు అమ్మవారి చిత్రపటానికి పూల మాలలు వేసి ప్రార్థనలు జరిపారు.ఈ కార్యక్రమంలో అంచూరి యుగంధర్, శ్రీనివాస్, అశోక్, సోమన్న, అనిల్, రాజయ్య, హరిశంకర్, సంతోష్, శ్రీధర్, దాంశెట్టి రామయ్య, బోనగిరి నాగరాజు, శ్రవణ్, అంచూరి శ్రీనివాస్, మాధవి, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం

**ప్రజాపక్షం/పాలకుర్తి:** ఆర్యవైశ్య కులస్థుల ఆరాధ్య దైవం, కులదేవత శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి జయంతిని సీఎం రేవంత్‌రెడ్డి అధికారికంగా ప్రకటించిన సందర్భంగా సీఎం, వైశ్య కార్పొరేషన్ చైర్‌పర్సన్ కాల్వ సుజాత, పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి చిత్రపటాలకు పాలకుర్తి మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో మండల ఆర్యవైశ్య సంఘం పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా ఘనంగా పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు సత్యనారాయణ, ప్రసాద్, శ్రీనివాస్, సదానందం, శివభాస్కర్, మహేష్, దామోదర్, రఘు. రాజు, రవి, నాగరాజు, శ్రీనివాస్, రాంబాబు, కృష్ణమూర్తి, రవికుమార్, భరత్‌కుమార్, సంతోష్, పాల్గొన్నారు.

## ఎండాకాలంలో అగ్ని ప్రమాదాలు సంభవించే అవకాశాలు ఎక్కువ

### రైతులు అప్రమత్తంగా ఉండాలి

### జిల్లా ఎస్పీ పరితోష్ ఫంకజ్




**ప్రజాపక్షం/సంగారెడ్డి :** ఎండాకాలంలో ఉష్ణోగ్రతలు అధికంగా ఉండటంతో అగ్ని ప్రమాదాలు సంభవించే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని జిల్లా ఎస్పీ పరితోష్ ఫంకజ్ తెలిపారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతల్లో పోలాల వద్ద గడ్డి వాములు, ఎండిన పంట అవశేషాలు ఉన్న ప్రాంతాల్లో చిన్న నిర్లక్ష్యం కూడా పెద్ద ప్రమాదాలకు దారి తీసే అవకాశం ఉందని అన్నారు. రైతులు తమ పొలాల వద్ద ముందుస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తూ గడ్డి వాములు, పోలాల సమీపంలో అత్యవసర పరిస్థితుల్లో ఉపయోగపడేలా నీటి తొట్లు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. ఎండిన గడ్డి దగ్గర మంటలు వేయకుండా జాగ్రత్త పడాలని సూచించారు.ఆ ఇళ్ల వద్ద వంటలు చేసే పొయ్యిని పూర్తిగా ఆర్పకుండా పనులకు వెళ్లడం వల్ల గాలికి మళ్లీ మంటలు చెలరేగి ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని తెలిపారు. ఎండాకాలం అదిక ఉష్ణోగ్రతలు ఉండటంతో గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు రాత్రి వేళలలో ఇళ్ల బయట ,మేడలపై నిద్రించే పరిస్థితులు ఉంటాయని ఈ సమయంలో దొంగలు అవకాశాన్ని ఉపయోగించుకునే ప్రమాదం ఉన్నందున తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. వేసవి కాలంలో చెరువులు, కుంటల వద్ద ఈతకు వెళ్లే వారి సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో ప్రమాదాలు సంబవించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రజలు ముఖ్యంగా యువత ,చిన్నపిల్లలు ,అప్రమత్తంగా ఉండాలని, ఈతకు వెళ్లేటప్పుడు తప్పని సరిగా పెద్దల పర్యవేక్షణలోనే వెళ్లాలని ,లోతు తెలియని ప్రాంతాల్లో ఈతకు వెళ్లడం చాలా ప్రమాదకరమని అన్నారు. మద్యం సేవించి నీటిలోకి వెళ్లడం పూర్తిగా నిషేదమని ,చెరువులు, కుంటల వద్ద నిర్లక్ష్యంగా ప్రవర్తించకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఏదైనా అత్యవసర పరిస్థితి తలెత్తినప్పుడు వెంటనే 100, 112 నంబర్లకు ,జిల్లా పోలీసు కంట్రోల్ రూమ్ నెంబర్ 8712656739 కు సమాచారం అందించాలని సూచించారు.

## ఆరోగ్య కేంద్రంలో అవినీతి పర్వం -పట్టించుకొని అధికారులు



**ప్రజాపక్షం/సంగారెడ్డి:** జిల్లా మాతాశిశు ఆరోగ్య కేంద్రంలో ప్రసవాలకు వచ్చిన అందరికి లంచాల ఇబ్బందులు తప్పడం లేదు. ఎంసిహెచ్ లో నిత్యం 50 వరకు సాదారణ శస్త్ర చికిత్స ల ద్వారా కాన్పులు చేస్తుంటారు, ఉచితంగా సేవలు అందించాల్సిన సర్కార్ దవాఖానాల్లో సేవలకు డబ్బులు తీసుకోవడం వల్ల పేదలపై ఆర్థిక భారం పడుతొంది. సరైన పర్యవేక్షణ లేకపోవడంతో అవినీతి పెరుగుతుందని బాలింతల కుటుంబీకులు ఆరోపిస్తున్నారు. మంచి గుర్తింపు ఉన్నప్పటకి జిల్లా జనరల్ ఆసుపత్రిలోని మాత శిశు ఆరోగ్య కేంద్రంలో 150 పడకలున్నాయి. ఇక్కడికి నిత్యం 200 నుండి 250 వరకు గర్భిణులు వివిధ పరీక్షలు ప్రసవాలకు వస్తుంటారు. గర్భిణులు వారి వెంట వచ్చే సహాయకులతో ఆసుపత్రి నిత్యం రద్దీగా ఉంటుంది. ప్రసవాల్లో ఎంసిహెచ్ కి మంచి గుర్తింపు ఉన్నప్పటికి లంచాలతో ఆ పేరుకు మచ్చ తెస్తున్నారు. సంగారెడ్డి ఇర్గిపల్లికి చెందిన గర్భిణిని రెండో కాన్పునకు స్థానిక మాతాశిశు ఆరోగ్య కేంద్రం (ఎంసిహెచ్) లో కుటుంబ సభ్యులు చేర్పించారు. ఆమెకు వైద్యులు శస్త్ర చికిత్స చేయగా ఆడ శిశువు జన్మించింది. అక్కడి సిబ్బంది శస్త్ర చికిత్స కు రూ. 1000, దుస్తులు మర్చినందుకు రూ. 200, వార్డులోకి షిఫ్ట్ చేసినందుకు రూ. 200 చొప్పున వసూలు చేశారని బాలింత భర్త తెలిపారు. అందోలు మండలం నేరడి గుంటకు చెందిన గర్భిణిని మూడో కాన్పుకు సంగారెడ్డి ఎంసిహెచ్‌లో కుటుంబీకులు చేర్పించారు. ఆమెకు వైద్యులు శస్త్ర చికిత్స చేయగా మగ శిశువు,పుట్టాడు. విచారణ చేసి చర్యలు తీసుకుంటాం. వీరాంజనేయులు ఆసుపత్రి ఆర్ఎంఓ మాత శిశు ఆరోగ్య కేంద్రానికి ప్రసవాలకు వచ్చిన వారి నుంచి డబ్బులు తీసుకోవడం నేరం, ఇటీవల మగ్గురు ఆయాలు ,ఇద్దరు స్టాఫ్ నర్సులు, డబ్బులు డిమాండ్ చేసినట్లుగా తేలడంతో వారిని మందలించాం, ఎంసిహెచ్‌లో సేవలకు వచ్చే వారు ఎవరికి డబ్బులు ఇవ్వాల్సిన అవసరం లేదు,.

## జానపదా కళా రూపాలు సంస్కృతికి ప్రతిబింబం



**ప్రజాపక్షం/మహాదేవపూర్:**జానపదా కళారూపాలు సంస్కృతికి ప్రతిబింబం అని జిల్లా గ్రందాలయ చైర్మెన్ కోట రాజబాబు అన్నారు.ఆదివారం మండలంలోని ఎడపల్లి గ్రామంలో గ్రామస్థుల ఆధ్వర్యంలో నిర్వహించిన చిరుతల రామాయణం నాటకానికి మాజీ జడ్పిటిసి చల్ల తిరుపతి రెడ్డి,సీనియర్ కాంగ్రేస్ నాయకుడు కట్కం అశోక్ తో కలిసిఆయన హజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిరుతల రామాయణానికి ఆదరణ తగ్గలేదని నేటి ఆధునిక సమాజంలో గ్రామాల్లో వివిధ రకాల నాటకాలు ఇప్పటికీ ఆదరణ పొందుతున్నాయని అన్నారు.ఇటువంతిటి కార్యక్రమాలు కళాకారులను ప్రొత్సహిస్తాయని యువత సంప్రదాయాలను ముందుకు తీసుకెళ్లాలని అన్నారు.ఈ సందర్భంగా కళాకారులను అభినదించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మోతె నీలారాణి సాంబయ్య,వార్డు సభ్యులు కన్నూరి పద్మ రవి,అస్రార్ ఖురేషి,కాంగ్రేస్ పార్టీ నాయకులు శంకర్,తుంగల నరేష్,గ్రామ పెద్దలు దుర్గం మల్లయ్య,కుమ్మరి సారక్క,గట్టయ్య,గోగుల ఎర్రయ్య, దుర్గం రాజయ్య, కుమ్మరి మల్లయ్య పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లు ప్రారంభించిన కొమ్మూరి



**ప్రజాపక్షం/జనగామ:** తరిగొప్పుల మండలంలోని అబ్దుల్ నాగారం గ్రామంలో నిర్మించిన మూల రాములు, బాలగోని శ్రీనివాస్ ఇందిరమ్మ ఇళ్లను ఆదివారం జిల్లా కాంగ్రెస్ ఇంచార్జి కొమ్మూరి ప్రతాప రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి అర్హులైన కుటుంబానికి గృహ సౌకర్యం కల్పించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ సుధాకర్, మండల అధ్యక్షుడు యాదగిరి, నాయకులు నరసింహారెడ్డి, మార్కెట్ చైర్మన్ శివరాజ్ యాదవ్, నాయకులు సాంబరాజు, నీలరాజు, గాలయ్య, కనకరాజు, సాంబరాజు, రమేష్, సంపత్, తదితరులు పాల్గొన్నారు.

## వైద్య శిబిరానికి విషేష స్పందన..

**ప్రజాపక్షం/బెజ్జంకి:**మండల పరిధిలోని దాచారం గ్రామంలో సిద్దిపేట వారి శ్రీనివాస సూపర్ స్పెషాలిటీ దంత వైద్యశాల ఆధ్వర్యంలో స్థానిక సర్పంచ్ బైర మానస రాజేందర్ సహకారంతో ఆదివారం రైతు వేదికలో ఉచిత వైద్య శిభిరాన్ని నిర్వహించారు.ఈ సంధర్భంగా గ్రామస్తులకు దంత పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దీటి బాల్ నర్సు,వార్డు సభ్యులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బాలల భద్రత- మాదకద్రవ్యాల వారం నిర్వహించాలి

**ప్రజాపక్షం/మెదక్ :** జిల్లాలో ఈ నెల 27 నుంచి మే 2 వరకు నిర్వహించనున్న బాలల భద్రత, రక్షణ, మాదకద్రవ్యాలకు వ్యతిరేక సంక్షేమ వారంను సమన్వయంతో విజయవంతంగా నిర్వహించాలని కలెక్టర్ ప్రతిమా సింగ్ అధికారులను ఆదేశించారు. ఆదివారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి గూగుల్ మీట్ ద్వారా వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఈ వారోత్సవాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.ఆర్డీఓలు, ఎంపీడీఓలు, పోలీస్ శాఖలు సమన్వయంతో కార్యక్రమాలు పండుగ వాతావరణంలో నిర్వహించాలని సూచించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ నగేష్, ఆర్డీఓలు, జిల్లా సంక్షేమ అధికారి పాల్గొన్నారు.

## ఎల్లమ్మ దేవాలయానికి లక్ష రూపాయల విరాళం

**ప్రజాపక్షం/సంగారెడ్డి :** ఎల్లమ్మ దేవాలయానికి లక్ష రూపాయల విరాళాన్ని మాద్రి వృథ్వీరాజ్ అందజేసారు. పటాన్ చెరు నియోజకవర్గం జేపి కాలనీ డివిజన్ పరిధిలోని సాయి గణేష్ కాలనీలో నూతనంగా నిర్మించిన శ్రీ ఎల్లమ్మ ,పోచమ్మ, దేవాలయ స్థిర విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఎండిఆర్ ఫౌండేషన్ కో ఫౌండర్ శ్రీమాద్రి వృథ్వీరాజ్ పాల్గొన్నారు. ఈ సందర్బంగా అభివృద్ధి నిమిత్తం తన వంతుగా వృథ్వీరాజ్ ( అక్షరాల ఒక లక్ష రూపాయాలు) రూ. 1,00,000 లు విరాళంగా అందజేశారు. స్థానిక ప్రజలు కలిసి ఆలయాన్ని అభివృద్ధి పరచాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు రాంరెడ్డి, మాజీ అధ్యక్షుడు సంతోష్ నాయక్, శ్రీనివాస్‌గౌడ్, శ్రీదర్, నరేష్, సంతోష్, కాలనీకి చెందిన నాయకులు పెద్దలు కాలనీ వాసులు పాల్గొన్నారు.

## సుబాన్ సేట్ మృతి కుటుంబానికి తీరని లోటు

**ప్రజాపక్షం/సంగారెడి:** సంగారెడ్డి పట్టణంలోని శాంతి నగర్ సుబాన్ సేట్ అంత్యక్రియలు స్థానిక ఎమ్మెల్యే చింత ప్రభాకర్ హాజరయ్యారు. మృతుడి పార్థవ దేహానికి పుష్పగుచ్ఛం అర్పించి నివాళులర్పించారు. ఈ సందర్బంగా మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి దైర్యం చెప్పారు. వారి కుటుంబానికి తాను అండగా ఉంటానని ఎమ్మెల్యే భరోసా కల్పించారు. స్థానిక నాయకులు కార్యకర్తలు కూడా అంత్యక్రియల్లో పాల్గొని మృతుడికి నివాళులర్పించారు. ఎమ్మెల్యే చింతాప్రభాకర్ వెంట పట్టణ కార్యదర్శి నర్సింలు, కౌన్సిలర్ జాపర్, మాజీ కౌన్సిలర్ లు మాజీత్, విష్ణు, నాయకులు మసూద్ ,అజీమ్ దిడ్డి విఠల్ అఖిల్, తదితరులు పాల్గొన్నారు.

## ఐటీడీఏ పీఓగా లెనిన్ వాత్సల్ బాధ్యతల స్వీకరణ

**ప్రజాపక్షం/ఏటూరునాగారం:**ఏటూరునాగారం సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ (ఐటీడీఏ) ప్రాజెక్ట్ అధికారి (పీఓ)గా లెనిన్ వాత్సల్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన కార్యాలయంలో అధికారులతో సమావేశమై గిరిజన సంక్షేమ పథకాల అమలుపై సమీక్ష నిర్వహించారు. గిరిజన ప్రాంతాల్లో అమలవుతున్న సంక్షేమ పథకాలు పారదర్శకంగా, సమర్థవంతంగా అమలు కావాలని అధికారులకు సూచించారు. ప్రతి అర్హుడికి ప్రభుత్వ పథకాల ప్రయోజనం చేరేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అలాగే అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజల భాగస్వామ్యాన్ని పెంచుతూ, సమస్యలను వేగంగా పరిష్కరించేందుకు అధికారులు కృషి చేయాలని ఆదేశించారు

# ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభంపై సర్పంచ్, ఉప సర్పంచ్‌కు సమాచారం



**ప్రజాపక్షం/గొల్లపల్లి :** వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభం గురించి గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్ తో సహా పాలకవర్గానికి సమాచారం ఇచ్చినప్పటికీ కావాలనే ప్రజా ప్రభుత్వం పై పనిగట్టుకుని బిఆర్ఎస్ నాయకులు బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారని కొనుగోలు కేంద్రం సెంటర్ ఇంచార్జ్ నగేష్,ట్యాబ్ ఆపరేటర్ ప్రమీల ఆరోపించారు. గొల్లపల్లి మండలంలోని అబ్బాపూర్ గ్రామంలో ఈ నేల 23 తేదీ గురువారం రోజున ప్యాక్స్ ఆధ్వర్యంలో ఏఎంసీ చైర్మన్ భీమ సంతోష్, వైస్ చైర్మన్ పురపాటి రాజిరెడ్డి, స్థానిక నాయకులతో కలిసి వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించడం జరిగిందని అన్నారు. అయితే ముందుగా నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం ప్యాక్స్ సీఈఓ సూచనల మేరకు గ్రామ, సర్పంచ్, ఉప సర్పంచ్, పాలకవర్గనికి 23 వ తేదీన మధ్యాహ్నం 3 గంటలకు కొనుగోలు కేంద్రం ప్రారంభించడం జరుగుతుందని అందుబాటులో ఉండాలని సర్పంచ్ ,ఉప సర్పంచ్ కు ఫోన్ ద్వారా సమాచారం అందించడం జరిగిందన్నారు.23వ తేదీన మేము అందుబాటులో ఉండమని వేరే రోజు కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించుకుందని ఉప సర్పంచ్ అనడంతో ఇది ముందుగా నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం ప్రారంభించడం జరుగుతుందని మీరు అందుబాటులో ఉండాలని వారికి తెలిపామని ట్యాబ్ ఆపరేటర్ ప్రమీల అన్నారు. అయితే గురువారం రోజు కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవానికి హాజరుకాని సర్పంచి, ఉప సర్పంచ్ పాలకవర్గ సభ్యులు కావాలనే ఉద్దేశపూర్వకంగా ఏఎంసీ చైర్మన్ , కాంగ్రెస్ ప్రభుత్వం దళిత సర్పంచు ను అవమానించారంటూ దుష్ప్రచారం చేస్తున్నారని వారు అన్నారు.అనంతరం యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పురంశెట్టి గౌతం రాజు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన ను చూసి ఓర్వలేక ప్రభుత్వం పైన దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఇకనైనా అసత్య ప్రచారాలు మానుకొని ప్రజా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులకు సహకరించాలని ఈ సందర్భంగా గౌతమ్ రాజు బిఆర్ఎస్ నాయకులకు సూచించారు.

## అత్యవసర సమయంలో రక్తదానం చేసిన యువకుడు



**ప్రజాపక్షం/మెట్‌పల్లి :** అత్యవసర పరిస్థితిలో ఓ మహిళకు అవసరమైన రక్తాన్ని అందించి యువకుడు మానవత్వాన్ని చాటుకున్నాడు. మెట్‌పల్లి పట్టణంలోని సాయి సంజీవని హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న రాజుభాయ్ అనే మహిళకు అత్యవసరంగా ఓ పాజిటివ్ రక్తం అవసరమైంది. పేషెంట్ కుటుంబ సభ్యులు రక్తదాతల అనుసంధానకర్త ఉదయ్ కుమార్ ను సంప్రదించగా, ఆయన సమాచారం మేరకువిషడమ్ హైస్కూల్ లో ఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తున్న సామాజిక సేవకుడు పోతుగంటి నాగరాజు వెంటనే స్పందించి బ్లడ్ బ్యాంక్‌కు వెళ్లి రక్తదానం చేశారు.ఇది ఆయన చేసిన మూడోసారి రక్తదానం కావడం విశేషం.ఈ సందర్భంగా బ్లడ్ బ్యాంక్ సిబ్బంది, డా. త్రిలోక్, ఉదయ్ కుమార్, విషడమ్ హైస్కూల్ యాజమాన్యం, సిబ్బంది, స్నేహితులు నాగరాజును అభినందించారు.

## వాసవి మాత జయంతి సందర్భంగా రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ




**ప్రజాపక్షం/మెట్‌పల్లి :** వాసవి క్లబ్ గ్రేటర్ మెట్‌పల్లి ఆధ్వర్యంలో వాసవి మాత జయంతిని పురస్కరించుకుని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, ఒఆర్ఎస్, ప్యాకెట్లు బ్రెడ్ ప్యాకెట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మెట్‌పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి హాజరై రోగులకు పండ్లు, బ్రెడ్ అందజేశారు.కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మైలారపు రాంబాబు, వైస్ చైర్మన్ ఓంకార్ నవీన్, కౌన్సిలర్లు మాసుల ప్రవీణ్, నరేష్, మహేష్, కాజా అజీముద్దీన్,వాసవి క్లబ్ అధ్యక్షుడు కొందూరి రాజేష్, కార్యదర్శి గుండా శివ, కోశాధికారి కోటగిరి సంతోష్, మాజీ అధ్యక్షుడు కోట కిరణ్ కుమార్, పట్టణ ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి ఎల్మి రవి,కోశాధికారి దొంతుల లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి ఆరాధన మహోత్సవం



**ప్రజాపక్షం/గొల్లపల్లి :** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలోని గాయత్రి మాత పట్టణ విశ్వబ్రాహ్మణ సంఘం భవనంలో శ్రీశ్రీశ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి 333 వ ఆరాధన మహోత్సవ వేడుక లు పట్టణ విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో విశేష పూజ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు.అనంతరం తీర్థ ప్రసాదం వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు మాట్లాడుతూ కాలజ్ఞానకర్త శ్రీ మధుర పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి జరిగినది జరుగుతున్న ది జరగబోయేది కూడా సవివరంగా వివరించిన కాలజ్ఞాన స్వరూపుడని,శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి తన ఆత్మ జ్ఞానంతో వివరించిన కాలజ్ఞానంలో ఒక్కొక్కటి నాటి నుండి నేటి వరకు జరుగుతూ ఉన్నాయి. శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వైశాఖమాసంలో శుద్ధ దశమి రోజున జీవ సమాధి అయిన రోజును వీరబ్రహ్మేంద్ర స్వామిని ఆరాధించుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ పట్టణ సంఘ అధ్యక్షులు పోలుకల రాజ గణేష్, మండల విశ్వబ్రాహ్మణ అధ్యక్షులు బల భక్తుల కిషన్, సంఘ సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

## ఆలయ ప్రవేశం చేసిన పెద్దమ్మ తల్లి



**ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని పెద్దమ్మ ఆలయంలోని పెద్దమ్మ తల్లి గత 15 రోజుల క్రితం ఆలయం నుండి మహాలక్ష్మి వాడకట్టులోని ముదిరాజు సంఘ భవనంలోకి రంగుల అద్దకానికి వచ్చింది. రంగుల అద్దకం చేసుకున్న పెద్దమ్మతల్లి విగ్రహాన్ని ప్రత్యేక వాహనములో ఏర్పాటుచేసి ముదిరాజ్ సంఘ సభ్యులు డప్పు చప్పుల మధ్యన ప్రముఖ పోతరాజు జంగా ద్యావతి సుదర్శన్ ఆధ్వర్యంలో పోతరాజుల విన్యాసాలతో పెద్దమ్మతల్లి దుబ్బ మీద గల పెద్దమ్మ ఆలయానికి బయలుదేరి ఆలయ ప్రవేశం చేసింది.అనంతరం ముదిరాజ్ సంఘ సభ్యులు పెద్ద ఎత్తున అమ్మవారికి పూజలు చేశారు. కాగా పెద్దమ్మతల్లి శోభాయాత్రను మెట్పల్లి నూతన సిఐ సురేష్ బాబు పరిశీలించగా స్థానిక ఎస్ ఐ నవీన్ కుమార్, మల్లాపూర్ ఎస్ఐ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్ర జా ప్రతినిధులు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు, ప్రముఖులు, విడీసీ సభ్యులు, గ్రామంలోని అన్ని కుల సంఘాల సభ్యులు, ముదిరాజ్ సంఘ సభ్యులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు



**ప్రజాపక్షం/జగిత్యాలటౌన్ :** వాల్మీకి ఆవాసం సేవాభారతి అధ్వర్యంలో సామూహిక శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాలను ఘనంగా నిర్వహించారు.జగిత్యాల పట్టణం ధరూర్ క్యాంపులో గ్రామీణ నిరుపేద విద్యార్థుల కోసం నిర్వహిస్తున్న వాల్మీకి ఆవాసంలో ప్రతి సంవత్సరం వేసవి సెలవుల అనంతరం సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలను నిర్వహిస్తారు. విద్యార్థుల తల్లిదండ్రులతో పాటు సమాజంలోని అన్ని వర్గాలకు చెందిన వ్యక్తులు ఈ వ్రతాలలో పాల్గొంటారు. సమాజంలో ఐక్యతను,సమరసత భావాన్ని పెంపొందించి, సనాతన సాంప్రదాయాలను, ఆచారాలను భావితరాలకు అందించడం కోసం ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు.మన పెద్దలు మనకు అందించిన అనేక శ్రేష్ఠ భావాలలో పండుగలు, వ్రతాలు ముఖ్యమైనవన్నారు.ఈ కార్యక్రమంలో సుమారు 200 జంటలు వ్రతాలలో పాల్గొన్నారు. అనంతరం సామూహిక అన్న ప్రసాద వితరణ జరిగింది.మాజీ జెడ్పి చైర్పర్సన్ దావ వసంత సురేష్,ఆర్ఎస్ఎస్ విభాగ సంఘచాలక్ డాక్టర్ భీమనాథుని శంకర్, ఆవాస కమిటీ అధ్యక్షులు జీడిగే పురుషోత్తం, మదన్మోహన్, మధుకర్, శ్రీనివాస్, సురేష్, అశోక్ రావు, సత్యం మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

## పేద యువతి వివాహానికి రూ.35వేల విలువైన పుస్తెమట్టెలు వితరణ

**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** పేద కుటుంబానికి అండగా నిలిచి చల్లా శ్రీనివాస్‌రెడ్డి తన ఉదారతను చాటుకున్నారు. మండలంలోని పడమటి కేశవాపూర్ గ్రామ పారిశుద్ధ్య కార్మికురాలు మర్రి భారతి కనిష్ట పుత్రిక స్రవంతి వివాహ సందర్భంగా శ్రీనివాస్‌రెడ్డి రూ.35వేల విలువైన పుస్తె మట్టెలను కానుకగా అందజేశారు. దీంతో కుటుంబ సభ్యులు శ్రీనివాస్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎర్రోళ్ల విజయ సోములు, ఉప సర్పంచ్ నరేందర్, గోపాల్, కనకయ్య, శేఖర్, పాల్గొన్నారు.

## కలెక్టర్ తీరుపై ఎంపికి ఫిర్యాదు చేసిన సిపిఎం నాయకులు

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** పట్టణంలోని 21వ వార్డులో ఇందిరమ్మ ఇళ్లు ప్రారంభోత్సవానికి హాజరైన ఎంపీ చామల కిరణ్ కుమార్‌రెడ్డిని మూడో వార్డు కౌన్సిలర్ బూడిద గోపి జ్యోతితో సీపీఎం జిల్లా కమిటి సభ్యులు బూడిద గోపి మర్యాదపూర్వకంగా కలిసి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పై ఫిర్యాదు చేయడం జరిగింది. ప్రజలను, రాజకీయ పార్టీ నాయకులను, ప్రజా సంఘాల కార్యకర్తలను ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. కలెక్టరేట్ పక్కన ఉన్న వనిత టీ స్టాల్‌ను, విజయ మిల్క్ డైరీని తొలగించాలని వారిని ఒత్తిడి తెస్తున్నారన్నారు. కావున ఆయనపై తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

## వాసవిమాత జయంతి వేడుకలు

**ప్రజాపక్షం /మల్లాపూర్ :** ఆర్య వైశ్యుల ఆరాధ్య దైవంగా కొలిచే శ్రీ వాసవి మాత జయంతి వేడుకలను మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆదివారం వైభవంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు అభిషేక అర్చనలు జరిపించి తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు.వాసవి మాత జయంతి వేడుకలను ప్రభుత్వం అధికారికంగా ప్రకటించడం సంతోషదాయకమని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వైశ్య కార్పొరేషన్ చైర్మన్ సుజాత, నియోజకవర్గ ఇన్చార్జ్ నరసింగ రావుల చిత్రపటానికి ఆర్యవైశ్యులు పాలాభిషేకం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కిసాన్ సెట్ జిల్లా అధ్యక్షుడు ఎలాల జలపతి రెడ్డి, ఉప సర్పంచ్ గడ్డం సోమారెడ్డి,ఆర్యవైశ్య సంఘం మాజీ మండల అధ్యక్షుడు శివ శ్రీనివాస్,నాయకులు ఆనంద్ గౌడ్ మరిపెల్లి మల్లయ్య రమేష్ ,భూమయ్య,ఆర్యవైశ్య సంఘం నాయకులు అశ్విన్, శశిధర్ శ్రీనివాస్,వెంకటేశ్వర్లు ,గాదె మనోహర్ ,నరేష్, శ్రీనివాస్ ,కళ్యాణ్, సందీప్,ఆర్యవైశ్య మహిళలు,తదితరులు ఉన్నారు.

**ప్రజాపక్షం/జగిత్యాల టౌన్ :** జగిత్యాల జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలో, పట్టణ ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో వాసవీ మాత జయంతిని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సంజయ్ కుమార్, జిల్లా అదనపు కలెక్టర్ లత పాల్గొన్నారు.అనంతరం వారు మాట్లాడుతూ ధర్మం,అహింస, సమానత్వం వంటి మహోన్నత విలువలను ప్రపంచానికి తెలియజేసిన వాసవీ మాత ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు. వాసవీ మాత చూపించిన సత్య మార్గంలో నడుస్తూ సమాజంలో శాంతి,సౌభ్రాతృత్వం పెంపొందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా యువజన మరియు క్రీడల శాఖ అధికారి రవికుమార్ ,వైశ్య సంఘం నాయకులు గోలి శ్రీనివాస్,నవీన్, జగదీష్,శ్రీనివాస్,రాజేందర్,రమేష్,తదితరులు ఉన్నారు.

**ప్రజాపక్షం/మెట్‌పల్లి :** వాసవి మాత జయంతి ని పురస్కరించుకుని మెట్‌పల్లి పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో స్థానిక శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నవగ్రహ పూజలు, ఉత్సవ విగ్రహానికి పంచామృతాభిషేకం నిర్వహించి అనంతరం పూర్ణాహుతి కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో చేపట్టారు.ఈ కార్యక్రమానికి మెట్‌పల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ మైలారపు లింబాద్రి, లక్ష్మి దంపతులు ముఖ్య అతిథులుగా హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.పూజా కార్యక్రమాలు ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడు మైలారపు రాంబాబు పర్యవేక్షణలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వాసవి దేవాలయ అధ్యక్షుడు చాడ సురేష్, పట్టణ ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి ఎల్వి రవి, కోశాధికారి దొంతుల లక్ష్మీనారాయణ,వాసవి గార్డెన్ అధ్యక్షుడు కోట కిరణ్ కుమార్, వాసవి విద్యా కమిటీ అధ్యక్షుడు పడిగల శ్రీనివాస్, సాంస్కృతిక శాఖ అధ్యక్షుడు చింత లవకుమార్, వివిధ వాడకట్టు సంఘాల అధ్యక్షులు, పట్టణ ఆర్యవైశ్య సంఘ సభ్యులు, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై వాసవి మాత ఆశీస్సులు పొందారు.